ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -19 పేజీలు - 08 వెల - 06/-
గురువారం 1 మే 2025





## చందనోత్సవం వేళ
# విషాదం..!
## అప్పన్న సన్నిధిలో గోడకూలి ఏడుగురు మృతి

- నిజరూప దర్శనం కోసం వచ్చి మృత్యువాత
- భారీ వర్షంతో తడిసిన గోడ కూలడంతో ప్రమాదం
- సహాయ కచర్యలను పర్యవేక్షించిన మంత్రులు
- మృతదేహాలు కెజిహెచ్‌కు తరలింపు
- క్షతగాత్రులకు ఆస్పత్రుల్లో చికిత్స

2లో

# రూ. 49,040 కోట్ల
## పనులకు మోదీ శంకుస్థాపన

- మే 2న జరిగే ఈ కార్యక్రమానికి అందరూ రావాలని సీఎం పిలుపు
- పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తామన్న చంద్రబాబునాయుడు
- టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు, కార్యకర్తలతో టెలీకాన్ఫరెన్స్



అమరావతి ఏప్రిల్ 30( రిపబ్లిక్ న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. మే 2వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమరావతిలో పర్యటించి రూ. 49,040 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేయనున్నారని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమానికి టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు, బూత్‌స్థాయి కార్యకర్తలతో ముఖ్యమంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.రాష్ట్రంలో డీఆర్డీవో, డీపీఐఐటీ, ఎన్‌హెచ్ఏఐ, రైల్వేలకు సంబంధించిన మరో రూ.57,962 కోట్ల విలువైన ప్రాజెక్టులకు కూడా ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని సీఎం వివరించారు. గత ప్రభుత్వంలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఇచ్చిన హామీ మేరకు, ప్రజలు కూటమికి అఖండ విజయాన్ని అందించారని గుర్తుచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పది నెలల్లోనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు.పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తామని, విశాఖలో టీసీఎస్, వేగంగామిగతాది 2లో...

## జాతీయ భద్రతా సలహా బోర్డును
### పునర్వ్యవస్థీకరించిన కేంద్రం



- పహల్గామ్ దాడి.. జాతీయ భద్రతా సలహా బోర్డుపై కేంద్రం కీలక నిర్ణయం
- బోర్డుకు నూతన చైర్మన్‌గా 'రా' మాజీ అధిపతి అలోక్ జోషి నియామకం
- మరో ఆరుగురు సభ్యులతో బోర్డు విస్తరణ
- మాజీ సైనిక,అధికారులకు బోర్డులో చోటు

## వచ్చే జనాభా లెక్కలతో పాటు
# కులగణన..!

- కేంద్రకేబినెట్ కీలక నిర్ణయం
- సరిహద్దు ఉద్రిక్తతలో పాటు పలు అంశాలపై చర్చ
- వివరాలు వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్
- పలు రాష్ట్రాల్లో సర్వే అస్పష్టతగా ఉందని వ్యాఖ్య

న్యూఢిల్లీ,ఏప్రిల్ 30( రిపబ్లిక్ న్యూస్): దేశంలో కులగణనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టాలని నిర్ణయించింది. జనాభా లెక్కల్లోనే కులగణను చేర్చుతామని కేంద్రం ప్రకటించింది. కులగణన పేరుతో కాంగ్రెస్ సర్వే చేయించిందని, ఆయా రాష్ట్రాల్లో చేపడుతున్న సర్వేల్లో పారదర్శకత లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. నేడు కేంద్ర కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన వివరాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.మిగతాది 2లో...



## యునిసెఫ్‌తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ఒప్పందం



- యువతకు నైపుణ్యాభివృద్ధి, సాధికారతకు యునిసెఫ్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం
- 2 లక్షల మంది విద్యార్థులకు వ్యాపార నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యం
- మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఎంఓయూ

2లో

## 94.26 శాతంతో బాలికల పైచేయి

- తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల
- 92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత
- మహబూబాబాద్ ఫస్ట్..వికారాబాద్ లాస్ట్
- ఫలితాలు విడుదల చేసిన సిఎం రేవంత్



2లో

## ఫామ్ హౌస్ కే పరిమితమై...
### ప్రజా సమస్యలను గాలికొదిలేస్తున్నారు

- ప్రతిపక్ష నేతగా కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదన్న రేవంత్
- ఫాంహౌస్‌కే పరిమితం కాకుండా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు
- కాళేశ్వరం, రుణమాఫీ, ఉద్యోగాలపై చర్చకు రావాలని సవాల్

హైదరాబాద్,ఏప్రిల్ 30( రిపబ్లిక్ న్యూస్): బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు ఘాటుగా బదులిచ్చారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. ఫాంహౌస్‌కే పరిమితమై ప్రజా సమస్యలను విస్మరిస్తున్నారని దుయ్యబట్టారు.ప్రతిపక్షంగా బీఆర్ఎస్ నిర్మాణాత్మక పాత్ర పోషించడం లేదని రేవంత్ విమర్శించారు. మిగతాది 2లో...



## ప్రభుత్వ నిర్లక్ష్యం, నాణ్యతలేని
# నిర్మాణం వల్లే దుర్ఘటన
### సింహాచలం బాధితులకు జగన్ పరామర్శ, సర్కారుపై ధ్వజం

- బాధిత కుటుంబాలకు పరామర్శ
- రూ. 25 లక్షల పరిహారం సరిపోదని, పెంచాలని డిమాండ్
- గత ఘటనలను ప్రస్తావిస్తూ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు



2లో

# చందనోత్సవం వేళ విషాదం...!

విశాఖపట్నం,ఏప్రిల్ 30( రిపబ్లిక్ న్యూస్):
సింహాచలంలో ఘోర ప్రమాదం జరిగింది. చందనోత్సవం వేళ అప్పన్న సన్నిధిలో అపశృతి చోటుచేసుకుంది. రూ. 300 టికెట్ కౌంటర్ దగ్గర గాలి, వానకు గోడ కూలిపోయింది.ఈ ఘటనలో ఏడుగురు భక్తులు మృతి చెందారు. మరో 10 మందికి తీవ్రగాయాలు అయ్యాయి. శిథిలాల కింద మరికొందరు ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల్లో ముగ్గురు మహిళలు ఉన్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. సంఘటన ప్రదేశానికి చేరుకున్న సహాయకసిబ్బంది ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సహాయక చర్యలు చేపట్టారు. ఘటనా స్థలానికి చేరుకున్న హోంమంత్రి అనిత, జిల్లా కలెక్టర్ పరిస్థితిని సమీక్షించారు. వెంటనే మృతదేహాలను కేజీహెచ్ ఆస్పత్రికి తరలిస్తున్నారు. సింహాచలం చందనోత్సవం వేళ భారీ వర్షం కురియడంతో గోడ కూలింది. ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందారు. ప్రసాదం స్కీం కింద అక్కడ గోడ నిర్మించారు. అక్కడ అభివృద్ధి పనులు చేస్తున్నారు. అందులో భాగంగా గోడ కట్టారు. ఆ గోడ పక్కనుంచే రూ. 3 వందల టిక్కెట్ లైన్ ఉంది. బుధవారం తెల్లవారుజాము 2:30 గంటల సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ క్రమంలో గోడ కూలింది. ఆ ప్రక్క నుంచి క్యూ లైన్ నుంచి వెళుతున్న భక్తులపై గోడ పడింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు ఏడుగురు మృతి చెందినట్లు- సమాచారం. క్షతగాత్రుల తరలింపుకు 17 అంబులెన్సులు ఏర్పాటు చేశారు. సహాయక చర్యలు కొనసాగు తున్నాయి.

వరాహ లక్ష్మీనరసింహస్వామి భక్తులకు నిజరూపంలో దర్శనమిస్తున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఇప్పటికే భారీ ఎత్తున సింహగిరికి పోటెత్తారు. వేకువజామున ఒంటిగంటకు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపారు. అనంతరం స్వామివారి దేహంపై ఉన్న చందనాన్ని వెండి బొరిగెలతో అత్యంత సున్నితంగా వేరుచేశారు. నిజరూపంలోకి వచ్చిన స్వామికి విశేష అభిషేకాలు నిర్వహించారు. వైదిక కార్యక్రమాల అనంతరం ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు, ఆయన కుటుంబ సభ్యులకు నిజరూప దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి తొలి చందనాన్ని సమర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం తరఫున రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, తితిదే పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉదయం 3 గంటల నుంచి 6 గంటల వరకు ప్రొటోకాల్, అంతరాలయ దర్శనాలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే ఈ ఘటన చోటుచేసుకుంది. స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులపై గోడ కూలడంతో ఏడుగురు మృతి చెందారు. నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత సింహాచలంలో భారీ వర్షం కురిసింది. దీంతో సింహగిరి బస్టాండ్ నుంచి ఎగువకు వెళ్లే మార్గంలో షాపింగ్ కాంప్లెక్స్ వద్ద రూ.300 టికెట్ క్యూలైన్‌పై సిమెంట్ గోడ కూలింది. వెంటనే ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. హోంమంత్రి వంగలపూడి అనిత, విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చీ ఘటనాస్థలికి



చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షించారు. మృతదేహాలను విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరిలో సాఫ్ట్‌వేర్ దంపతులు పిల్లా ఉమామహేశ్వరరావు, శైలజ, ఆమె తల్లి పైలా వెంకటరత్నం, మేనత్త గుజ్జరి మహాలక్ష్మి ఉన్నట్లు నిర్ధరించారు. వీరంతా విశాఖపట్నం నగరానికి చెందిన వారు. మృతుల వివరాలు..ఇలావున్నాయి. పత్తి దుర్గాస్వామి నాయుడు (32), మాచవరం, తూర్పుగోదావరి జిల్లా, ఎడ్ల వెంకటరావు (48) అడవివరం, విశాఖపట్నం, కుమ్మపట్ల మణికంఠ (28), మాచవరం, తూర్పు గోదావరి జిల్లా, గుజ్జరి మహాలక్ష్మి (65), హెబీ కాలనీ, వెంకోజీ పాలెం, విశాఖపట్నం, పైలా వెంకటరత్నం (45), ఉమానగర్, వెంకోజీ పాలెం, విశాఖపట్నం, పిల్లా ఉమామహేశ్ (30), చంద్రంపాలెం, మధురవాడ, విశాఖపట్నం, పిల్లా శైలజ (26) చంద్రంపాలెం, మధురవాడ, విశాఖపట్నం.

# ప్రభుత్వ నిర్లక్ష్యం, నాణ్యతలేని నిర్మాణం వల్లే దుర్ఘటన

## సింహాచలం బాధితులకు జగన్ పరామర్శ, సర్కారుపై ధ్వజం

**(విశాఖపట్నం)**ఏప్రిల్ 30( రిపబ్లిక్ న్యూస్):
సింహాచలంలో జరిగిన ప్రమాదంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. బుధవారం ఆయన విశాఖపట్నం జిల్లా సింహాచలంలో గోడ కూలి మరణించిన వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుత ప్రభుత్వ తీరుపై, ముఖ్యంగా చందనోత్సవం ఏర్పాట్లపై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు.పర్యటన అనంతరం మీడియాతో మాట్లాడిన జగన్, ఈ దురదృష్టకర సంఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోవడం, అందులోనూ ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఉండటం అత్యంత బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లక్షలాది మంది భక్తులు వస్తారని తెలిసినా, ప్రభుత్వం చందనోత్సవానికి కనీస ఏర్పాట్లు చేయడంలో విఫలమైందని, భక్తులకు సౌకర్యాలు కూడా కల్పించలేదని ఆయన ఆరోపించారు. ప్రమాదానికి కారణమైన గోడ నిర్మాణంపై జగన్ పలు ప్రశ్నలు లేవనెత్తారు. కేవలం ఆరు రోజుల క్రితం నిర్మాణం ప్రారంభించి, రెండు రోజుల క్రితమే పూర్తి చేసిన పది అడుగుల ఎత్తు, డెబ్బై అడుగుల పొడవున్న ఈ గోడ నిర్మాణానికి కనీసం టెండర్లు కూడా



పిలవలేదని ఆరోపించారు. కాంక్రీట్‌తో నిర్మించాల్సిన గోడను ఫ్లైయాష్ ఇటుకలతో నాణ్యత లేకుండా కట్టారని విమర్శించారు. వర్షం పడుతుందని తెలిసి కూడా, కొత్తగా కట్టిన ఆ గోడ పక్కనే క్యూలైన్లు ఏర్పాటు చేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. "చందనోత్సవం ఎప్పుడు జరుగుతుందో ప్రభుత్వానికి తెలియదా? తెలిసి కూడా ఎందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోలేదు? " అని జగన్ ప్రశ్నించారు.చంద్రబాబు ప్రభుత్వ హయాంలో ఆలయాల్లో ఇలాంటి దారుణాలు జరగడం దురదృష్టకరమని జగన్ వ్యాఖ్యానించారు. గతంలో తిరుపతిలో వైకుంఠ ఏకాదశి నాడు జరిగిన తోపులాటలో ఆరుగురు మరణించారని, తిరుమల లడ్డూ ప్రసాదంపై రాజకీయ లబ్ధి కోసం తప్పుడు ప్రచారం చేశారని, గోశాలలో గోవులు మరణించాయని, కాశినాయన గుడిని కూల్చివేశారని, శ్రీకూర్మం ఆలయంలో తాబేళ్లు మృతి చెందాయని, గోదావరి పుష్కరాల్లో 29 మంది మరణించారని ఆయన గుర్తు చేశారు. ఇన్ని సంఘటనలు జరుగుతున్నా బాధ్యులపై చర్యలు తీసుకోవడం లేదని, ఎందుకంటే అన్నింటిలోనూ చంద్రబాబు పాత్ర ఉందని, అందుకే ప్రజల దృష్టి మరల్చే రాజకీయాలు చేస్తున్నారని జగన్ ఆరోపించారు. ఈ ఘటనలో కూడా తమపై నిందలు వేసే ప్రయత్నం చేశారని, కానీ గోడ తమ హయాంలో కాకుండా రెండు రోజుల క్రితమే కట్టిందని తేలిపోయిందని అన్నారు.ప్రభుత్వం ప్రకటించిన రూ. 25 లక్షల పరిహారం సరిపోదని, అది కూడా తాను వస్తున్నానని తెలిసి మొక్కుబడిగా ప్రకటించారని జగన్ విమర్శించారు. ప్రభుత్వ తప్పిదం స్పష్టంగా కనిపిస్తున్నందున పరిహారాన్ని గణనీయంగా పెంచాలని డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కేవలం పరిహారం ప్రకటించడమే కాకుండా, ఈ దుర్ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కావని ప్రభుత్వానికి హితవు పలికారు.

# వచ్చే జనాభా లెక్కలతో పాటు కులగణన..!

**(మొదటి పేజి తరువాయి)**
రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీనిసూపర్ కేబినెట్‌గా వ్యవహరిస్తారు. బుధవారం జరిగిన భేటీలో కులగణనకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. కులగణన అంశం కేంద్రం పరిధిలోకి వస్తున్నప్పటికీ.. కొన్ని రాష్ట్రాలు మాత్రం సర్వేల పేరుతో వాటిని నిర్వహించా యన్నారు. ముఖ్యంగా విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రాజకీయ కారణాల వల్ల వాటిని చేపట్టారని విమర్శించారు. ఇందులో పారదర్శకత లేదన్నారు. కేవలం రాజకీయకారణాలతో చేసినందున స్పష్టత లేదన్నారు. అందుకే తదుపరి దేశవ్యాప్తంగా చేపట్టే జనాభా లెక్కల పక్రియలో కులగణనను చేర్చి పారదర్శకంగా చేపట్టాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. దేశ రక్షణకు సంబంధించి ముఖ్యంగా దృష్టిపెట్టిన కేంద్ర మంత్రివర్గం ఈ అంశంతో పాటు, దేశ వ్యాప్తంగా, వివిధ రాష్ట్రాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి కూడా నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. జనాభా లెక్కల్లో భాగంగా కులగణన కూడా చేస్తామని కేంద్రం పేర్కొంది. పారదర్శకంగా కులగణన జరగాలని కేంద్రం భావిస్తోంది. ఇందు కోసం సర్వేలపై ఆధారపడకుండా జనాభాలెక్కలలోనే ఈ విషయం నిర్ధారణ చేసుకుంటే సామాజిక సమతుల్యతకు ఆస్కారం లభిస్తుందని కేంద్రం నిర్ణయానికి వచ్చింది. వివిధ రాష్ట్రాల్లోని కాంగ్రెస్ సర్కార్లు తీసుకొచ్చే సర్వేలు చాలా లోపభూయిష్టంగా ఉన్నాయని, దీని వల్ల సమాజ శ్రేయస్సు దెబ్బతినే అవకాశం ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. అందుకే తదుపరి జనాభా లెక్కల్లో కుల సర్వేను కూడా చేర్చాలని కేబినెట్ తీసుకున్న నిర్ణయం చారిత్రకమని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఏప్రిల్ 2020లోనే జనాభా లెక్కలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడిన విషయం తెలిసింది. భారత్-పాకిస్థాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ.. గత రెండు రోజులుగా దిల్లీలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం ప్రధాని మోదీ నేతృత్వంలో రక్షణమంత్రి, జాతీయ భద్రతా సలహాదారు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, త్రివిధ దళాధిపతులతో సమావేశం జరిగింది. ఇదే క్రమంలో బుధవారం భద్రతపై కేబినెట్ కమిటీ, అనంతరం రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ జరిగింది.

# ఫామ్ హౌస్ కే పరిమితమై... ప్రజా సమస్యలను గాలికొదిలేస్తున్నారు

"పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకుని, ఇప్పుడు మమ్మల్ని తెలంగాణ ద్రోహులు అంటారా?" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్లలో తెలంగాణను 'కోతుల గుంపు' చేతికి ఇచ్చినట్లు అయిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఏ పథకాన్ని ఆపలేదని, ఏ అంశంపైనైనా చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు, రైతు రుణమాఫీ, ఉద్యోగాల భర్తీ వంటి కీలక అంశాలపై చర్చించేందుకు కేసీఆర్ వెంటనే అసెంబ్లీకి రావాలని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. అధికారంలో ఉంటేనే పనిచేస్తారా? అధికారం లేకపోతే బాధ్యతలను గాలికొదిలేస్తారా? అని నిలదీశారు. తమ ప్రభుత్వ నిర్ణయాల్లో లోపాలుంటే చెప్పాలని, అంతేకానీ నిరాధార విమర్శలు చేయవద్దని హితవు పలికారు. తమ ప్రభుత్వం వచ్చే పదేళ్లూ అధికారంలో ఉంటుందని, కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమవుతారని జోస్యం చెప్పారు. విప్లవకారుడు అంటే తుపాకీ పట్టుకోవాల్సిన అవసరం లేదని, విప్లవాత్మక మార్పు తెచ్చే ఎవరైనా విప్లవకారుడని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ పై బసవేశ్వరుడు ప్రభావం ఎక్కువని సీఎం అన్నారు. ప్రభుత్వ తప్పిదాలు సరిదిద్దేలా ప్రతిపక్ష వ్యవస్థ ఏర్పాటు- చేసుకున్నామని అలాగే, ప్రజల అభివృద్ధి జీవన ప్రమాణాలు పెంచేలా రాజ్యాంగం ఏర్పాటు చేసుకున్నట్లు- ఆయన తెలిపారు. శాసన సభలో సభ నాయకుడిగా నేను, మంత్రులం అంతా పాల్గొన్నామని తెలిపారు. అయితే, నిన్నగాక మొన్న ఒకాయన వరంగల్ లో సభ పెట్టిండని, అయితే మాకేం అభ్యంతరం లేదన్నారు. ఇక సభకు ఎన్ని వందల బస్సులు అడిగితే అన్ని ఇవ్వండి అని మంత్రి పొన్నంకి చెప్పానని, అధికార పక్షమే కాదు.. ప్రతిపక్ష పార్టీ కూడా ఉండాలని అందుకు సహకరించామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అయితే, సభలో ప్రజల సమస్యలు ఏదైనా ప్రస్తావించారా..? మా లోపాలు చెప్పినవా..? మంచిని అభినందించావా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వం నుండి జీత భత్యాలు తీసుకుంటు-న్నారు.. ఏ చట్టంలో ఉన్నది, జీతాలు తీసుకుని పని చేయడం అని అంటూనే.. అన్ని వసతులు అనుభవిస్తూ, ప్రతిపక్ష పాత్ర పోషించకపోతే ఎలా అంటూ మండి పడ్డారు. అసెంబ్లీకి తాను రాను.. పిల్లల్ని పంపిస్తా అంటాడని సీఎం పేర్కొన్నారు. అయితే, మీరెందుకు మరి ప్రతిపక్ష నాయకుడిగా ఉండటం..? మీకు ఎక్కడిది మమ్మల్ని అడిగే హక్కు.. ప్రతిపక్ష హోదా నీకు ఎందుకు? ఫార్మ్ హౌస్ లో పడుకుని ఏం సందేశం ఇస్తున్నారు? అధికారంలో ఉంటే చెలాయిస్తాం.. లేదంటే అసెంబ్లీకే రాను అంటే ఎట్లా? మేము ఇచ్చినవి అగినయి అంటున్నావు.. ఏమి అగినయని సీఎం ప్రశ్నించారు .మీరు సభకు రారు... కాబట్టి మేం ఏం చేస్తున్నామో ఎట్లా తెలుస్తుంది? మీరు ఏ మత్తులో జోగుతున్నారో తెలియదు.. విద్వేష పూరిత ప్రసంగం చేసి.. ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారాని సీఎం రేవంత్ ఆగ్రహించారు. పదేళ్లు మేమే అధికారంలో ఉంటాము.. అదే పదేళ్లు ఫార్మ్ హౌస్ లోనే ఉంటావు.. తర్వాత నీ చరిత్ర ఫార్మ్ హౌస్ లోనే పరిసమాప్తం అంటూ ఎద్దేవా చేసారు.

# యునిసెఫ్‌తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ఒప్పందం

అమరావతి ఏప్రిల్ 30( రిపబ్లిక్ న్యూస్):
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ, యువకులకు నైపుణ్యాభివృద్ధి మరియు సాధికారత కల్పించేందుకు యునిసెఫ్‌తో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా ప్రభుత్వం, యూనిసెఫ్ మూడు ప్రధాన యువశక్తి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించాయి.ఈ మేరకు ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఏపీఎస్ఎస్డీసీ, యునిసెఫ్ యువాహ్ ప్రతినిధులు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా యునిసెఫ్, ఏపీఎస్ఎస్ డీసీ పరస్పర సహకారంతో యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ (వైఎఫ్ఎస్ఐ), యూత్ హబ్, పాస్‌పోర్ట్ టు ఎర్నింగ్ (పీ2ఈ) కార్యక్రమాలను అమలు చేయనున్నారు. ఇంటికో వ్యాపారవేత్త, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు ఇవి ఎంతగానో తోడ్పాటును అందించనున్నాయి. యువతలో నవీన ఆవిష్కరణలు, ఇంక్లూజన్, స్థిర జీవనోపాధి అవకాశాలను పెంపొందించనున్నాయి.యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ ద్వారా పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్ అభ్యసించే 2 లక్షల మంది యువతకు వ్యాపార నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు ఉద్యోగ సృష్టి, సమస్యల పరిష్కార నైపుణ్యాలను అందించేందుకు యూనిసెఫ్ గ్లోబల్ ఫ్రేమ్‌వర్క్ ద్వారా శిక్షణ ఇవ్వనున్నారు. యూత్ హబ్ ద్వారా ఆంధ్రప్రదేశ్ నైపుణ్యం పోర్టల్‌తో అనుసంధానించిన బహుభాషా డిజిటల్ వేదిక ద్వారా యువతకు ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధి, వాలంటీర్‌షిప్ అవకాశాలను కల్పిస్తారు. పాస్‌పోర్ట్ టు ఎర్నింగ్ (పీ2ఈ) కార్యక్రమం ద్వారా 15 నుంచి 29 సంవత్సరాల మధ్యగల యువతకు ఉచితంగా అంతర్జాతీయ స్థాయిలో డిజిటల్, ప్రొఫెషనల్ నైపుణ్య శిక్షణను అందిస్తారు.

# జాతీయ భద్రతా సలహా బోర్డును పునర్వ్యవస్థీకరించిన కేంద్రం

న్యూఢిల్లీ,ఏప్రిల్ 30( రిపబ్లిక్ న్యూస్):
దేశ భద్రతా యంత్రాంగాన్ని పటిష్టం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ భద్రతా సలహా బోర్డు (ఎన్ఎస్ఏబీ)ను కేంద్ర ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది. ఈ బోర్డుకు నూతన ఛైర్మన్‌గా రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్ ('రా') మాజీ అధిపతి అలోక్ జోషిని నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇటీవలే జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడి జరిగిన నేపథ్యంలో, దేశ భద్రతకు సంబంధించిన ఈ కీలక నియామకం ప్రాధాన్యతను సంతరించుకుంది.భద్రతా వ్యవహారాలపై ఏర్పాటైన కేబినెట్ కమిటీ (సీసీఎస్) సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అలోక్ జోషితో పాటు మరో ఆరుగురు మాజీ ఉన్నతాధికారులను బోర్డులో సభ్యులుగా నియమించారు. వీరిలో వైమానిక దళానికి చెందిన మాజీ అధికారి ఎయిర్ మార్షల్ పీఎం సిన్హా, సైన్యానికి చెందిన రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ ఏకే సింగ్, నౌకాదళ మాజీ అధికారి అడ్మిరల్ మోంటీ ఖన్నా ఉన్నారు.వీరితో పాటు మాజీ ఐపీఎస్ అధికారులు రాజీవ్ రంజన్ వర్మ, మన్మోహన్ సింగ్, మాజీ దౌత్యవేత్త బి. వెంకటేశ్ వర్మలను కూడా సభ్యులుగా ఎంపిక చేశారు. ఈ నియామకాల ద్వారా వివిధ రంగాల్లో అనుభవజ్ఞులైన నిపుణులను భద్రతా సలహా బోర్డులోకి తీసుకువచ్చినట్లయింది.ఇటీవల పహల్గామ్ ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడికి ప్రతిస్పందన విషయంలో పూర్తి స్వేచ్ఛను భద్రతా బలగాలకే ఇస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించాలనేదే జాతీయ సంకల్పమని, దానిని నెరవేర్చేందుకు ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భద్రతా యంత్రాంగానికి మరింత పదును పెట్టే చర్యల్లో భాగంగానే ఎన్ఎస్ఏబీ పునర్వ్యవస్థీకరణ జరిగిందని తెలుస్తోంది.

# రూ. 49,040 కోట్ల పనులకు మోదీ శంకుస్థాపన

**(మొదటి పేజి తరువాయి)**
నిర్మిస్తున్న భోగాపురం విమానాశ్రయం, శ్రీసిటీలో ఎల్జీ కంపెనీ రూ.5 వేల కోట్ల పెట్టుబడి వంటివి రాష్ట్ర అభివృద్ధికి దోహదపడతాయని సీఎం పేర్కొన్నారు. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధే ఎన్డీఏ లక్ష్యమని, స్వర్ణాంధ్ర విజన్-2047తో ముందుకు వెళ్తున్నామని తెలిపారు.
గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో అమరావతిని నిర్వీర్యం చేసిందని, రైతుల త్యాగాలను వృధా చేసిందని విమర్శించారు. ప్రపంచ బ్యాంకు, ఏడీబీల సహకారంతో, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ఇతర రాష్ట్రాల ప్రజలు తమ రాజధానుల గురించి గర్వంగా చెప్పుకున్నట్లే "మా అమరావతి" అని ప్రతి ఆంధ్రుడు గర్వపడేలా రాజధానిని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. రాజధాని నిర్మాణం ద్వారా వచ్చే ఆదాయంతో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామన్నారు.
కార్యకర్తలే పార్టీకి మూలస్తంభాలని, వారిని అన్ని విధాలా గుర్తిస్తామని, నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని సీఎం భరోసా ఇచ్చారు. వచ్చే నెలలో అన్నదాత, తల్లికి వందనం పథకాలు ప్రారంభిస్తామని ప్రకటించారు.

**సింహాచలం ఘటనపై ముఖ్యమంత్రి దిగ్భ్రాంతి**
సింహాచలంలో ప్రహరీ గోడ కూలి ఏడుగురు భక్తులు మరణించడం అత్యంత బాధాకరమని ముఖ్యమంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తాను సంఘటనా స్థలానికి వెళ్తే భక్తుల దర్శనాలకు అంతరాయం కలుగుతుందని స్థానిక నేతలు సూచించడంతో అమరావతి నుంచే పరిస్థితిని సమీక్షించినట్లు తెలిపారు. మంత్రులు సంఘటనా స్థలానికి వెళ్లి బాధితుల కుటుంబాలను పరామర్శించి, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారని చెప్పారు. తాను ఉదయం నుంచి ఇతర కార్యక్రమాలను రద్దు చేసుకుని ఘటన అనంతర పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించినట్లు ముఖ్యమంత్రి వివరించారు.

# 94.26 శాతంతో బాలికల పైచేయి

**తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల**
హైదరాబాద్,ఏప్రిల్ 30( రిపబ్లిక్ న్యూస్): తెలంగాణలో పదో తరగతి ఫలితాలు విడుదలయ్యాయి. టెన్త్ ఫలితాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి బుధవారం రవీంద్రభారతిలో విడుదల చేశారు. 92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గతేడాది కంటే 1.47 శాతం అధికంగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు జరిగిన పది పరీక్షలకు దాదాపు 5 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులతో కలిసి సీఎం విడుదల చేశారు. ఫలితాల్లో 92.78 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గతేడాది కంటే ఈసారి 1.47 శాతం అధికంగా ఉత్తీర్ణత నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ ఫలితాల్లోనూ బాలికలే పైచేయి సాధించారు. 94.26 శాతం మంది బాలికలు ఉత్తీర్ణత కాగా.. 91.32 శాతం మంది బాలురు పాసయ్యారు. అత్యధికంగా గురుకుల పాఠశాలల్లో 98.7 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. ప్రైవేటు- పాఠశాలల్లో 94.21 శాతం విద్యార్థులు పాసయ్యారు. ఈసారి సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్లను ఎస్ఎస్‌సీ బోర్డు ఇచ్చింది.పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు జరగనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు జరుగుతాయని ఎస్ఎస్‌సీ బోర్డు ప్రకటించింది. ఫీజు చెల్లింపునకు తుది గడువు మే 16గా నిర్ణయించారు. రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు మే 15వరకు అవకాశం కల్పించారు. ఇందుకోసం సబ్జెక్టుకు రూ.500 చొప్పున చెల్లించి రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. సబ్జెక్టుకు రూ.వెయ్యి చొప్పున చెల్లించి రీవెరిఫికేషన్‌కు దరఖాస్తుకు అవకాశం కల్పించారు. ఈ ఏడాది రెండు ప్రైవేటు- పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా పాస్ కాలేదు. ఈ ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లాలో అత్యధికంగా 99.29శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. వికారాబాద్‌లో అతి తక్కువగా 73.97శాతం ఉత్తీర్ణత నమోదైంది. పదో తరగతిలో ఈసారి కొత్తగా సబ్జెక్టుల వారీగా మార్కులతో పాటు గ్రేడింగ్ కూడా ఇచ్చారు. ఈ విధనంగా మార్కుల మెమోలు జారీ చేయనున్నారు. మార్కుల మెమోలపైనా సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడ్ పొందుపరిచారు విద్యార్థి పాసయ్యారా..? ఫెయిల్ అయ్యారా...? అనేది మాత్రమే ఫలితాలలో కనిపిస్తుంది. ఇంకా బోధనేతర కార్యక్రమాల (కో కరిక్యులర్ యాక్టివిటీ-స్)లో విద్యార్థులకు గ్రేడ్లు ఇస్తారు. ప్రస్తుతం సిబిఎస్ఇలో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లను ముద్రిస్తున్నారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీ-స్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రించారు.

# 10 కోట్ల రూపాయల భూమి సెటిల్మెంట్లో కాంగ్రెస్ నేత హత్య కేసులో
# గుంతకల్లుకు చెందిన ఓ మహిళదే కీలకపాత్ర?

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 30)**
కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్య కేసులో గుంతకల్లుకు చెందిన ఓ మహిళ పాత్రపై పోలీసులు ఆరా తీస్తున్నారు. పోలీసులకు అందిన సమాచారం ప్రకారం... ఓ భూ వివాదంలో రెండు వర్గాలను రాజీ చేసేందుకు ఓ మహిళ ప్రయత్నించారు. దీని కారణంగా తనకు నష్టం వస్తుందని భావించిన ఓ వర్గానికి చెందినవారు లక్ష్మీనారాయణను ఆశ్రయించారు. దీంతో ఆ సమస్య పరిష్కరించేందుకు లక్ష్మీనారాయణ రంగంలోకి దిగినట్లు సమాచారం. తాను డీల్ చేస్తున్న అంశంలో జోక్యం చేసుకోవద్దని ఆమె లక్ష్మీనారాయణను కోరినప్పటికీ ఆయన ఒక వర్గం తరఫున నిలబడడంతో ఆ భూ వివాదం లక్ష్మీనారాయణ, సదరు మహిళ మధ్య వివాదంలా మారింది. రూ.10 కోట్లకుపైగా విలువైన భూమి కావడం.. ఆ వివాదం నుంచి ఇద్దరూ వెనక్కి తగ్గకపోవడంతో వివాదం



మరింత ముదిరింది. వారిద్దరూ ఒకరిపై ఒకరు కక్ష పెంచుకున్నారు. ఈ నేపథ్యంలో తనకు ప్రాణహాని ఉంటుందని భావించిన ఆ మహిళ లక్ష్మీనారాయణ హత్యకు ప్రణాళిక రచించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. హత్యోదంతంలో పాల్గొన్న ఓ నిందితుడు చెప్పిన వివరాల ఆధారంగా హత్యకు సంబంధించిన పలు అంశాలను పోలీసులుదృష్టిసారించారు. పోలీసులు అనుమానిస్తున్న ఇతర నిందితుల సెల్ఫోన్ కాల్ డేటా హత్యకు గురైన లక్ష్మీనారాయణ కాల్ డేటా ఆధారంగా హత్యోదంతంలో పాల్గొన్న మరికొందరిని గుర్తించారు. వారిలో కొందరిని ఇప్పటికే పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కొందరు నిందితుల ప్రమేయాన్ని నిరూపించే పలు సాక్ష్యాలను పోలీసులు సేకరించారు. మరికొందరు నిందితుల పాత్రకు సంబంధించిన సాక్ష్యాలను సేకరించేందుకు వీలుగా విస్తృత ప్రయత్నాలు చేస్తున్నారు.
హత్య కేసు దర్యాప్తును పక్కదారి పట్టించేలా కొందరు మాట్లాడుతుండటం.. అవాస్తవ సమాచారం ఇస్తుండడం పోలీసులకు సవాలుగా మారింది. ఈ నేపథ్యంలో పోలీసులు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఒక రౌడీషీటరు ప్రమేయంపైనా ఆరా తీస్తున్నారు. లక్ష్మీనారాయణ హత్య కేసులో నిందితులుగా ఉన్న వారి నేరచరిత్రకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నారు.

# రెడ్ క్రాస్ సేవలు విస్తరింపచేసి,
# రెడ్ క్రాస్ బ్రాండ్ ఇమేజ్ పెంచాలి

### జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా




**కర్నూలు ప్రతినిధి ,ఏప్రిల్ 30: (రిపబ్లిక్ న్యూస్)**
రెడ్ క్రాస్ సేవలను ఇంకా విస్తరింపచేసి, రెడ్ క్రాస్ బ్రాండ్ ఇమేజ్ పెరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా సభ్యులకు సూచించారు.. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రెడ్ క్రాస్ సొసైటీ బ్రాండ్ ఇమేజ్ ను పెంచే చర్యలు తీసుకోవాలని, అందుకు తగ్గట్లు సేవలను విస్తరించాలని సభ్యులకు సూచించారు.
పాఠశాలల్లో పిల్లల కు ఫస్ట్ ఎయిడ్ , సి పి ఆర్ నేర్పించే చర్యలు తీసుకోవాలని, మెడికల్ క్యాంప్ లు నిర్వహించాలని సూచించారు..రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు, పిడుగులు పడినపుడు బాధితులను ఆదుకునే చర్యలు చేపట్టాలన్నారు..అలాగే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలు చేపట్టాలని, అనాధ పిల్లలను ఆదుకునే చర్యలు, వారిని చదివించే ఏర్పాట్లు చేయాలని, పేద పిల్లలకి అవసరమైన స్కూల్ యూనిఫారంలు, షూస్, నోట్ పుస్తకాలు అందచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సభ్యులకు సూచించారు..రాష్ట్రంలోనే మొట్టమొదటి స్కిన్ బ్యాంకు పూర్తి స్థాయిలో ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సభ్యులను ఆదేశించారు..తల సేమియా రోగులకు రక్తం, మందుల సరఫరా , బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ కు అవసరమైన చర్యలు , జన ఔషధీ దుకాణం ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని సభ్యులకు సూచించారు. ఈ అంశాలపై కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని కలెక్టర్ సూచించారు..నంద్యాల జిల్లా ఏర్పాటు వలన కర్నూలు జిల్లా రెడ్ క్రాస్ సభ్యుల సంఖ్య తగ్గిపోయినందున కర్నూలు కలెక్టరేట్, మూడు రెవెన్యూ డివిజన్ లలో సభ్యుల సంఖ్య ను పెంచుకునే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కే జీ గోవిందరెడ్డి, వెంకటకృష్ణ సెక్రటరీ లు రెడ్ క్రాస్ సంస్థ తరఫున బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహించి అవసరార్థులకు అందించే అందించే చర్యలు, కంటి శుక్లాలు , ఆర్గాన్ డొనేషన్లు చేసే చర్యలు తీసుకుంటున్నామని, వారి పిల్లలకు చదువు విషయంలో అండగా ఉంటున్నామని, శబరిమల అయ్యప్ప భక్తులకు మరియు శ్రీశైలం నడకదారి లో వెళ్లే భక్తులకు మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని, డిఎం అండ్ హెచ్ ఓ ఆధ్వర్యంలో పల్స్ పోలియో, లెప్రసీ, ఎయిడ్స్ అవేర్నెస్ ర్యాలీలు నిర్వహించి ప్రజలను చైతన్య పరుస్తున్నామని, స్కూల్ పిల్లలకు ఆరోగ్య విషయాలపై పోటీ పరీక్షలు నిర్వహించి వారిని అభినందించే చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ కు వివరించారు.సమావేశం లో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కేజీ గోవిందరెడ్డి, సెక్రటరీ వెంకటకృష్ణ (రిటైర్డ్ రెవెన్యూ డివిజనల్ అధికారి) మెడికల్ ఆఫీసర్ రామచంద్ర రావు, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ రమేష్ బాబు పాల్గొన్నారు.

# క్లస్టర్ యూనివర్సిటీ సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పదవి విరమణ

### ఆదర్శ ప్రధాన ఆచార్యులు వీవీఎస్ కుమార్ -క్లస్టర్ ఇంచార్జి వీసీ వి. వెంకట బసవరావు

**కర్నూ లు ప్రతినిధి ఏప్రిల్ 30 (రిపబ్లిక్ న్యూస్)**
ఆదర్శ ప్రధాన ఆచార్యులు డాక్టర్ వీవీఎస్ కుమార్ అని రాయలసీమ యూనివర్సిటీ వీసీ, క్లస్టర్ యూనివర్సిటీ ఇంచార్జి వీసీ ఆచార్య వి. వెంకట బసవరావు పేర్కొన్నారు. బుధవారం క్లస్టర్ యూనివర్సిటీ సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, క్లబ్ సిబ్బంది ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి. సుబ్రహ్మణ్య కుమార్లి సేవా విరమణ సూపరన్యుయేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా క్లస్టర్ యూనివర్సిటీ ఇంచార్జి వీసీ ఆచార్య వి. వెంకట బసవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ అధ్యాపక వృత్తి అందరూ చేపడతారని కానీ బోధన, బోధనేతర సిబ్బంది ప్రతి ఒక్కరూ హర్షించే విధంగా పరిపాలన సాగించాలంటే ఒక్క సుబ్రహ్మణ్య కుమార్ కే చెందుతుందని ఆయన నాలుగు సంవత్సరాలు ప్రిన్సిపాల్ గా దిగ్విజంగా సేవలందించడమే ఇందుకు నిదర్శనం అన్నారు. ఆయన శేష జీవితం ఆనందంగా గడవాలని, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని కోరారు. క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కట్టావెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్లస్టర్ యూనివర్సిటీ సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల




ప్రిన్సిపల్ గా ఎలాంటి వివాదాలకు తావు లేకుండా బాధ్యతలు నిర్వహించిన సుబ్రమణ్య కుమార్ లాంటి పరిపాలన అధ్యక్షులు అరుదుగా ఉంటారని ఆయన సేవలను కొనియాడారు. అదే విధంగా ఉద్యోగ పదవి విరమణ అనేది వయసుకు సంబంధించిందే కానీ మనసుకు సంబంధించింది కాదని ఆయన గుర్తు చేశారు. రాయలసీమ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ బోయ విజయ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ అధ్యాపకుడికి ఉద్యోగ విరమణ అంటే ప్రశాంత వాతావరణంలో తన శేష జీవితాన్ని గడపడమేనని ఇది అందరికీ జరిగే పరిణామమేనని అన్నారు.విశ్రాంత ప్రధాన ఆచార్యులు డాక్టర్ జివి రమణయ్య, డాక్టర్ నాగరాజు, క్లస్టర్ యూనివర్సిటీ ఫర్ మెన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా శాంతి, సిల్వర్ జూబ్లీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రసాద్ రెడ్డి, క్లస్టర్ యూనివర్సిటీ ఎగ్జామినేషన్స్ డీన్ నాగరాజ్ శెట్టి ఇతర అధ్యాపకులు తదితరులు ప్రసంగించారు. తెలుగు శాఖ అధ్యాపకురాలు డాక్టర్ ఎం ఫమీద బేగం ఆమె శిష్యుడు ఎస్ ఖాజా రచించిన అంకురం కవితా సంపుటి పుస్తకాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వివి సుబ్రమణ్య కుమార్ కి అంకితం చేశారు. స్టాఫ్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎల్లా కృష్ణ అతిథులను సభకు పరిచయం చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, విశిష్ట అతిథులు పాల్గొని లిడాక్టర్ సుబ్రహ్మణ్య కుమార్ భవిష్యత్ జీవితానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ మహబూబ్ బాషా శివారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి దేవికా రాణి, అధ్యాపకులు అక్తర్ బాను, పార్వతి, అనూష, విమల, వెంకన్న సురేష్, కుమార్ వీవీఎస్ కుమార్ కుటుంబ సభ్యులు, స్టాఫ్ సెక్రటరీ రాఘవేందర్ రెడ్డి,కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పదవి వీరమణ పొందిన పోలీసులను సన్మానించిన .....
## కర్నూల్ అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ 30)**
సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు సిబ్బంది పదవి వీరమణ పొందడం భినందనీయమని కర్నూలు జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరాతెలిపారు.
ఈ సంధర్భంగా బుధవారం పదవి వీరమణ పొందిన1) కర్నూలు సిసిఎస్ - ఎస్సై బి .రమేష్ బాబు2) ఎ ఆర్ ఎస్సై బి. కోటయ్య
,
3) ఎ ఆర్ ఎస్సై . ఎం రామచంద్ర రావు
4) ఎ ఆర్ హెడ్ కానిస్టేబుల్ ఈ.



రామాంజనేయులు ను జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐలు జావేద్ , నారాయణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుర్ల చిన్నబాబు కుటుంబాన్ని పరామర్శించిన జ్యోతుల నవీన్




**రిపబ్లిక్ న్యూస్కాకినాడ జిల్లా ప్రతినిధి :** కిర్లంపూడి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ కుర్ల చిన్నబాబు తండ్రి కాశి రావు ఇటీవల మరణించడంతో వారిని వారి కుటుంబాన్ని బుధవారం కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట తూము కుమార్, నీలం శ్రీను, తదితరులున్నారు.

## సింహాచలం ఘటన పై ఎం.పి బస్తిపాటి నాగరాజు దిగ్భ్రాంతి



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 30 (రిపబ్లిక్ న్యూస్)**
సింహాచలంలోని సింహాద్రి అప్పన్న స్వామి దేవాలయంలో గోడ కూలి ఏడుగురు భక్తులు మృతి చెందడం పై ఎం.పి బస్తిపాటి నాగరాజు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు... ఆలయంలో భక్తులు మృతి చెందడం తనను తీవ్రంగా కలచి వేసిందన్నారు.. భారీ వర్షాల కారణంగా గోడ కూలడంతో జరిగిన ఈ ఘటనలో మరణించిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు... ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్ధిస్తున్నానన్నారు.. ఇక ప్రమాదం జరిగిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సహాయక చర్యలు చెప్పటిందన్న ఎం.పి నాగరాజు.. సీ.ఎం చంద్రబాబు మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు, గాయపడిన వారికి రూ.3 లక్షలు చొప్పున్న పరిహారం ప్రకటించారని తెలిపారు...

## బసవ కూడలి ఏర్పాటు పై హర్షం వ్యక్తం చేసిన వీరశైవులు



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 30 (రిపబ్లిక్ న్యూస్)**
బసవ జయంతి ని కర్నూలు లో ఘనంగా జరుపుకున్నారు. నగరంలోని బంగారు పేటబి వద్దనున్న కూడలిని బసవ కూడలి గా అధికారికంగా రాష్ట్ర మంత్రి టీజీ. భరత్ ఏర్పాటు చేశారని వీరశైవ ఐక్య వేదిక నాయకులు తెలిపారు. ఈసందర్భంగా బసవ కూడలిలో ప్రత్యేక పూజలు చేసి మహాత్మా బసవేశ్వరుల గొప్ప తనాన్ని వారు చేసిన సేవలను కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బసవ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో చంద్రశేఖరప్ప. శివరాజు, మల్లికార్జునప్ప,విశ్వేశ్వరుడు, శివ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు నగరంలో ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు



**కర్నూలు, ప్రతినిధి ఏప్రిల్ 30(రిపబ్లిక్ న్యూస్):**కర్నూలు నగరంలోని బంగారు పేట శ్రీరామ థియేటర్ వద్ద గల సర్కిల్ ను కర్నూల్ నగర కార్పొరేషన్ వారు శ్రీ బసవ సర్కిల్ గా నామకరణం చేసినందున శ్రీ బసవ సర్కిల్ లో బసవ జయంతి సందర్భంగా నగరంలోని వీరశైవ ఐక్యవేదిక ఆధ్వర్యంలో వీరశైవులు మహాత్మా బసవేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వీరశైవ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా కర్నూలు నగరంలో మహాత్మా బసవేశ్వర సర్కిల్ కావాలని పోరాడుతున్నామని.. రాష్ట్ర మంత్రి టీజీ భరత్ సహకారంతో తమ కల నెరవేరిందన్నారు. దీంతో వీరశైవ సమాజం మంత్రి టీజీ భరత్ కి ఎంతో రుణపడి ఉంటుందని తెలియజేశారు. అలాగే ఈ శ్రీ బసవ సర్కిల్ ను అభివృద్ధి పరచడంలో, బసవేశ్వర విగ్రహం స్థాపనలో కూడా ప్రభుత్వ సహకారం కావాలని మంత్రిని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరశైవ ఐక్యవేదిక నాయకులు ఏజీ మల్లికార్జునప్ప, ఎస్వి శివరాజు, జి చంద్రశేఖరప్ప, శెట్టి వీరశేఖరప్ప, జంగం విశ్వేశ్వరయ్య, జె. మల్లికార్జునయ్య, వీరశైవాగమ అపురోహితులు పీఎం యాగంట య్యా స్వామి,జీఎం శ్రీకాంత్ స్వామి ,సగరం నాగరాజు, సి. మల్లయ్య, జి భూపీనాథ్, ఎల్ వెంకటేశ్వర్లు, సి యాగంటీశ్వరప్ప, జె కాశీ విశ్వనాథ్ ,యం. శివ లింగయ్య ,యాసం నవీన్ కుమార్, దామోదర్, జె. వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర క్యాబినెట్ నిర్ణయం పై ఎం.పి బస్తిపాటి నాగరాజు హర్షం

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 30(రిపబ్లిక్ న్యూస్)**
జనాభా లెక్కలతో పాటు కులగణను చేపట్టేందుకు కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం పై కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు హర్షం వ్యక్తం చేశారు... సర్వేలకు బదులుగా పారదర్శకంగా కులగణ ను చేపట్టి, జనాభా లెక్కల్లో కులగణను చేరుస్తూ నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామన్నారు... దేశంలో అత్యధిక జనాభా కలిగిన బీ.సీలకు కులగణన తో నే అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందన్నారు.. కులగణ ను జరిగినప్పుడే బీ.సీ కులాల , సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మరింత అభివృద్ధి చెందుతారని ఎం.పి తెలిపారు..



# ప్రభుత్వ కార్యాలయాల్లో ర్యాంప్ లు ఉండే విధంగా చర్యలు చేపట్టండి

## డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ



**కర్నూలు, ప్రతినిధి ఏప్రిల్ 30:-(రిపబ్లిక్ న్యూస్)**
ప్రభుత్వ కార్యాలయాలు అన్నిటిలోనూ ర్యాంప్ లు ఉండే విధంగా చర్యలు చేపడతామని డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ తెలిపారు..బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి వైకల్య కమిటీ సమావేశాన్ని సంబంధిత అధికారులతో డిఆర్ఓ నిర్వహించారు..ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో శారీరక వికలాంగులకు ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డులు అప్రూవ్ చేసేవి చాలా పెండింగ్ లో ఉన్నాయని మెంబర్లు తన దృష్టికి తీసుకుని వచ్చారని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని డిఆర్ఓ తెలిపారు.. జిల్లా స్థాయి వైకల్య కమిటీ సమావేశాన్ని 6 నెలలకు ఒకసారి నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని డిఆర్ఓ తెలిపారు.. మెంబర్లు తన దృష్టికి తీసుకొని వచ్చిన ప్రతి సమస్యని పరిశీలించి వాటిని కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు..కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు రాయిస్ ఫాతిమా, ఎల్డిఎం రామచంద్రరావు, జిల్లా స్థాయి వైకల్య కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పతాంజలి సాయినాథ్ యోగా శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు





**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 30 (రిపబ్లిక్ న్యూస్):**
అక్షయ తృతీయ సందర్భంగా శ్రీ పతాంజలి సాయినాథ్ యోగా శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో సేవ కార్యక్రమం నిర్వహించారు. నగరంలోని రైల్వే స్టేషన్ వద్ద వృద్దులకు, అనాధలకు వేసవి సందర్భంగా వీసన కర్రలు, గొడుగులు, చెప్పులు, మిఠాయిలు,మజ్జిగ ప్యాకిట్లు అందజేశారు. ఈసందర్భంగా యోగా గురువు దత్తయ్య మాట్లాడుతూ మానవ సేవయే మాధవ సేవ అన్నారు. పేద వారికి తమ ట్రస్టు తరుపున సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అందులో భాగంగా ఈకార్యక్రమం నిర్వహించామన్నారు. అక్షయ తృతీయ సందర్భంగా పేదలకు సేవ కార్యక్రమాలు చేయడం ఎంతో మేలని పతాంజలి యోగా కేంద్రం మహిళా విభాగం అధ్యక్షురాలు సుచరిత తెలిపారు.దత్తయ్య,సుచరిత, లక్ష్మీ, నమ్రత,శోభారాణి, యాదమ్మ,విశాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# హిట్ అండ్ రన్ కేసులపై డిస్టిక్ లెవెల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన న్యాయమూర్తి



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 30 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా జడ్జి మరియు అధ్యక్షులు జి. కబర్ధి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి బుధవారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నందు కర్నూలు మరియు నంద్యాల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. అధికారులు న్యాయ మూర్తి గారికి కర్నూలు జిల్లా నందు 76 మరియు నంద్యాల జిల్లా 38 హిట్ అండ్ రన్ కేసులు ప్రాసెస్ లో కలవని తెలిపారు. ఈ కేసులను త్వరిత గతిన పరిష్కరించి భాదితులకు సరైన నష్ట పరిహారం ఇప్పించవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నంద్యాల డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్ రాము నాయక్, కర్నూలు రీజినల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ భారతి చవాన్, కర్నూలు డిస్ట్రిక్ట్ రెవిన్యూ ఆఫీస్ సూపరింటెండెంట్ రాజేశ్వరి, ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్, డిసిఆర్ బి, సిఐ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మఠంలో భక్తిశ్రద్ధలతో బృందావనానికి గంధ లేపన ఉత్సవం





**మంత్రాలయం :: ప్రతినిధి ఏప్రిల్ 30 (రిపబ్లిక్ న్యూస్)** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం లో పీఠాధిపతి శ్రీ సుభుదేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో అక్షయ తృతీయ సందర్భంగా చందన ఉత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. చందన ఉత్సవం వేడుకలు ఊరేగింపుతో ప్రారంభించారు. ఇందులో పవిత్ర గంధపు చెక్క పేస్ట్ ను గర్భ గుడి కు భక్తితో తీసుకువెళ్లారు. పవిత్ర గంధలేపన వేడుక ప్రారంభానికి గుర్తుగా శ్రీ పీఠాధిపతులు శ్రీ సుభుధేంద్ర తీర్థులు గంధానికి మంగళారతి చేశారు.పవిత్ర గంధపు పేస్ట్ను శ్రీ రాయర మూల బృందావనానికి ఉత్సవంగా పూశారు గంధలేపనం అనంతరం శ్రీ మఠం ప్రాంగణంలోని శ్రీ మంచాలమ్మ, శ్రీ ప్రాణదేవులు, శ్రీ రుద్రదేవులు ఇతర సాధువుల బృందావనాలకు కూడా ఇలాంటి ఆచారాలు చేశారు.ఈ దివ్య సంప్రదాయాన్ని అనుసరించి, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనం లోని పవిత్ర సన్నిధిలో దివ్య సన్నిధానం 9వ బ్యాచ్ న్యాయసుధ విద్యార్థుల ఏడుగురు కోసం శ్రీమాన్యసుధ పఠాన్ని పూజ్య శ్రీ పీఠాధిపతులు అధికారికంగా ప్రారంభించారు.

## రాష్ట్రంలో నల్ల బర్లి పొగాకును వెంటనే కొనుగోలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ఆదేశాలు జారీ చేయడం పట్ల

# రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం హర్షం

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 30)**
బుధవారం నాడు స్థానిక సిఆర్ భవన్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం మాట్లాడుతూ గత 20 రోజులుగా నల్ల బార్లీ పొగాకు రైతుల సమస్యలు పరిష్కరించాలని ఒక క్వింటాల్ 18 వేల రూపాయలు చొప్పున తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో కర్నూలు జిల్లాలో మరియు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాల నిర్వహించాము ఈ నేపథ్యంలో నిన్న విజయవాడలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు గారు రైతు సంఘాల ప్రతినిధులు మరియు వ్యవసాయ శాఖ అధికారులు మరియు పొగాకు కంపెనీల యాజమాన్యంతో చర్చించి తక్షణమే నల్ల బర్లి పొగాకును కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు ఈ ప్రకారము వెంటనే నల్ల బార్లీ పొగాకు సంబంధించిన కంపెనీలు ఐటిసి, జిపి, అలయన్స్, విఎస్ కంపెనీలు తక్షణమే కొనుగోలు ప్రారంభించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు ఒక ఎకరా 60 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టి రైతులు పొగాకు అమ్మకం కోసం గోడౌన్ల దగ్గర తీసుకుపోతే వాపస్ పంపుతున్నారు నాణ్యత లేదనే పేరుతో తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు దీని వల్ల రైతులకు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు నల్ల బార్లీ పొగాకును పొగాకు బోర్డు పరిధిలోకి తీసుకొని రావాలని రైతు సంఘం నాయకులు చర్చించగా అందుకు మంత్రి అంగీకరించారు అన్నారు




పొగాకు కొనుగోలు చేసే రైతులతో మొదట ఒప్పందం కుదుర్చుకొని పంట వచ్చిన తర్వాత పంటకు అనేక పేర్ల పెడుతూ రైతులను మోసం చేస్తున్నారని కావున ఇలాంటి కంపెనీల పై చర్యలు తీసుకోవాలని రైతు సంఘం నాయకులు మంత్రిగారిని కోరారు పొగాకు కంపెనీ మోసాల వల్ల గత 20 రోజులుగా గత్యంతరం లేక రైతులు తమ పొగాకును తక్కువ ధరకు అమ్ముకున్నారని ఇంకా చాలా మంది పొగాకు రైతుల దగ్గర నిల్వ ఉన్నది గోడౌన్ లో నిలువు వచ్చారు ఈ పొరకు ఇతర చోట్ల నమ్మకానికి తీసుకోవడానికి వీలుకాదు ఇది కంపెనీలు తప్ప ఇతరులు ఎవరు కూడా ఈ పోగాకు కొనరు సిగరెట్లకు పనికొచ్చే నాణ్యమైన పొగాకును తక్కువ ధర కొని రైతులను దోపిడీ చేయాలని కంపెనీ యాజమాన్యాలు చూస్తున్నాయి వీరి ఆటలు సాగునీయకుండా రైతు సంఘాలు ఉద్యమాల బాట పడతామని ఆయన హెచ్చరించారు ప్రభుత్వ ఆదేశాల మేరకు పొగాకును కంపెనీలు పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని అలా కొనుగోలు చేయని కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రిగారు హెచ్చరించారు కావున పొగాకు కంపెనీలు తక్షణమే కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు అంతేగాక మంత్రి గారి చెప్పిన ఆదేశాలు ఆచరణలో పెట్టాలి కేవలం ప్రకటన చేసి వదిలేస్తే సరిపోదు అని అన్నారు మంత్రిగారు చెప్పిన ఆదేశాల ప్రకారం వ్యవసాయ అధికారులు పొగకు పండించే గ్రామాల్లో తిరిగి రైతులను గోడలు దగ్గరకు రప్పించి రైతులు పూర్తిస్థాయిలో పోగాకు అమ్మకాలు జరిగే విధంగా బాధ్యత వ్యవసాయ అధికారులు తీసుకోవాలని ఆయన కోరారు ఇన్ని రోజులు వ్యవసాయ శాఖ అధికారులు ఏమాత్రం స్పందన చూపకపోవడం వల్ల ఈ పొగాకు సమస్యను పట్టించుకోనందువలన కంపెనీ యాజమాన్యం రెచ్చిపోయి రైతుల పైన దాడులు చేశారు పొగాకు కొనకుండా వాపస్ పంపారు ఇప్పటికైనా మంత్రిగారు చెప్పిన విధంగా తక్షణమే వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పొగాకును అమ్మించే బాధ్యతను తీసుకోవాలి దీనికి కలెక్టర్ గారు మరియు వ్యవసాయ అధికారులు సమన్వయంతో పనిచేసి పొగాకు కొనుగోలు విషయంలో రైతులకు అండగా ఉండాలని ఆయన అధికారులను కోరారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి నగర కార్యవర్గ సభ్యులు అన్వర్ ప్రజానాట్యమండలి నాయకులు మాణిక్యం తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ జగజ్యోతీ బసవేశ్వర జయంతి వేడుకలు

**మంత్రాలయం ఏప్రిల్ 30(రిపబ్లిక్ న్యూస్):-**
కౌతాళం మండల పరధిలోని వివిధ గ్రామాలలో నదిచాగి,వల్లూరు,అగసలదిన్ని వంటి గ్రామాల్లో సమాజోద్ధారక శ్రీ జగజ్యోతి బసవేశ్వర జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్టాపన,ఉచ్చాయ ఉత్సవం లాగి అలాగే చిత్రపటాలు ఊరేగింపు చేసారు.భక్తులంతా ఎంతో ఉత్సాహంగా పాల్గొని బసవేశ్వరడు చేసిన సంస్కరణలను గుర్తుచేసుకుంటూ జయ్ ఘోషణాలతో డప్పు వాయిద్యాల సమూహ మధ్యలో అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది.కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# కిశోర బాలిక వికాసం పై శిక్షణ..



మండల పరిషత్ కార్యాలయంలో కిశోర బాలికల శిక్షణ పై వివరిస్తున్న అసిస్టెంట్ సిడిపిఓ పద్మావతి

**రిపబ్లిక్ న్యూస్.( ఏప్రిల్ 30).గడివేముల** మండల కేంద్రమైన గడివేముల మండల పరిషత్ కార్యాలయము నందు బుధవారం నాడు ఐసిడిఎస్ సూపర్వైజర్ కళావతమ్మ ఆధ్వర్యంలో కిషోర్ బాలిక వికాసం పై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ సిడిపిఓ పద్మావతి పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, మహిళా పోలీసులు, కొంచెం సంఘాలలో పని చేసే వివోలు ప్రతి ఒక్కరూ కిశోర బాలికలకు సమ్మర్ స్పెషల్ క్యాంపెయిన్ పై విద్య, వైద్యము, ఆరోగ్యము మరియు ఆహారము తదితర అంశాలపై అసిస్టెంట్ సిడిపిఓ పద్మావతి శిక్షణ ఇచ్చారు. కిశోర బాలికలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం నాగరాజు, అంగన్వాడి టీచర్లు రాములమ్మ, రామ చిన్నమ్మ, వసుంధర దేవి, లక్ష్మీదేవి, కుమారి, తదితరులు అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టీడీపీ నాయకులు



**మంత్రాలయం ఏప్రిల్ 30(రిపబ్లిక్ న్యూస్):-**మంత్రాలయం నియోజకవర్గం పరిధిలో జరిగిన నియోజకవర్గ కూటమి నాయకులు మరియు కార్యకర్తల కుమారుడు మరియు కుమార్తె వివాహాలకు హాజరైన ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి,మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి మరియు వారి సోదరులు మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువనాయకులు ఎన్.రఘునాథ్ రెడ్డి ,ఎన్.రామకృష్ణ రెడ్డి మరియు నవయువ నాయకులు ఎన్.రాకేష్ రెడ్డి మరియు పెద్దకడుబురు నరవ రమాకాంత్ రెడ్డి, బసలాదొడ్డి ఈరన్న కోసిగి టీడీపీ నాయకులు ముత్తురెడ్డి, పల్లిపాడు రామిరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం పెళ్లి వారి కుటుంబ సభ్యులు వారికి ఘనంగా స్వాగతం పలుకుతూ శాలువా మరియు పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పన్ను రాయితీలకు విశేష స్పందన

**- నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 30 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఆస్తి పన్ను బకాయిలపై 50% వడ్డీ రాయితీ, 2025-26వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ముందస్తు పన్ను చెల్లింపులపై 5% రాయితీ వినియోగానికి పన్నుదారుల నుండి విశేష స్పందన లభించిందని నగరపాలక సంస్థ కమిషనర్ యస్.రవీంద్ర బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ నెల ఆరంభంలో ఆస్తి పన్ను బకాయిలపై 50% వడ్డీ మాఫీ, ముందస్తు చెల్లింపులపై 5% పన్ను రాయితీ అవకాశం ఏప్రిల్ 30 వరకు కల్పించిందని పేర్కొన్నారు. ఏప్రిల్ నెలలో రూ.23.66 కోట్లు ఆస్తి పన్నులు వసూలు అయ్యాయని, అందులో రూ.21.86 కోట్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పన్నులు కాగా మిగిలిన రూ.1.86 కోట్లు మొండి బకాయిలని పేర్కొన్నారు. ఆస్తి పన్నుపై 5% రాయితీని 29% పన్నుదారులు వినియోగించుకున్నారని కమిషనర్ తెలిపారు.

# ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరి

**నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**

**పారిశుధ్య తనిఖీదారులకు ఆత్మీయ వీడ్కోలు**



**కర్నూల్ ప్రతినిధి ఏప్రిల్30(రిపబ్లిక్ న్యూస్)**
ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరి అని నగరపాలక సంస్థ కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. బుధవారం నగరపాలకలో పారిశుధ్య తనిఖీదారులుగా పనిచేస్తూ పదవి విరమణ పొందిన యూ.హరినాథ్, యూ.శ్రీనివాసులకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని కౌన్సిల్ హాల్లో ఆత్మీయ వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సేవలను కొనియాడి, ప్రోత్సాహించిన కుటుంబ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ఆర్ఓ ఇశ్రాయేల్, సూపరింటెండెంట్లు రామక్రిష్ణ, సూరరంగా బాబు, ఆర్ఐ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీ

## -ఏపీయూడబ్ల్యుజే- ప్రైవేటు పాఠశాలల సంయుక్త నిర్ణయం



**నంద్యాల ఏప్రిల్ 30( రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాల: రానున్న విద్యాసంవత్సరంలో పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీని అందిస్తామని నంద్యాల జిల్లా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అంగీకరించాయి. ఏపీయుడబ్ల్యుజే నంద్యాల జిల్లా కమిటి ఆధ్వర్యంలో రామకృష్ణ, డిగ్రీ కళాశాల మినీ ఆడి టోరియంలో బుధవారం జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు స్కూల్స్ ఆసోసియేషన్ (ఏపీపీఎస్) మరియు ఆంధ్రప్రదేశ్ అన్‌ఎయిడెడ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ఏపీయుఎస్ఎంఏ) ప్రతినిధులతో పాటు వివిధ పాఠశాలల యాజమాన్యాలు హాజరయ్యాయి. ముందుగా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు చలంబాబు మాట్లాడుతూ పాత్రికేయులకు ఏలాంటి జీత భత్యాలు ఉండవని, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు, ప్రభుత్వ అధికారులు ఇచ్చే ప్రకటనల కమీషన్లు మాత్రమే ఉంటాయని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారదులుగా పని చేస్తున్న పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాలని కోరారు. ఏపీపీఎస్ఏ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్. రాయలసీమ అధ్యక్షుడు దండె దస్తగిరి, పడకండ్ల సుబ్రహ్మణ్యం, భాస్కర్, దస్తగిరిలు మాట్లాడుతూ బడ్జెట్ పాఠశాలల్లో పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీని అందిస్తున్నామన్నారు. ఒక ప్రణాళిక బద్దంగా ముందుకు వచ్చిన ఏపీయుడబ్ల్యుజే ప్రతిపాదనను బడ్జెట్ పాఠశాలల యాజమాన్యాలు స్వాగతిస్తున్నాయని అన్నారు. బడ్జెట్ పాఠశాలలను ఎంతో కష్టంతో యాజమాన్యాలు నడుపుతున్నాయని, పాత్రికేయులు సహృదయంతో సహకరించాలని కోరారు. కుటుంబ సభ్యులే బడ్జెట్ పాఠశాలలను నిర్వహిస్తున్నాయన్న విషయాన్ని గమనించాలని అన్నారు. ఏపీయుడబ్ల్యుజే జిల్లా అధ్యక్షుడు మధుబాబు మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేటు పాఠశాలలతో పాటు కార్పోరేట్ పాఠశాలలు పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీని అందించాలని కోరారు. ప్రతి ఏడాది కొన్ని యాజమాన్యాలు పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీ విషయంలో స్పష్టత ఇవ్వకపోవడం వల్ల పాత్రికేయులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఫీజు రాయితీ విషయానికి వచ్చే సరికి కొన్ని యాజమాన్యాలు సరైన సమాధానాలు కూడా ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. ఏపీయుడబ్ల్యుజే విజ్ఞప్తి మేరకు జిల్లా కలెక్టర్ గణియా రాజకుమారి సానుకూలంగా స్పందిస్తున్నారని అన్నారు. గత డీఈవో సుధాకర్ రెడ్డి, ప్రస్తుత డీఈవో జనార్ధన్ రెడ్డి లు పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీని అందించే అంశంపై స్పష్టతలేని ప్రొసిడింగ్స్ ఇవ్వడం వల్ల గత ఏడాది పాత్రికేయుల పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారులతో మాట్లాడేందుకు ప్రయత్నించినా అందుబాబులోకి రాకపోవడం దారుణమని అన్నారు. ఈ ఏడాది ఒక ప్రణాళిక బద్దంగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్ణయించాలని జిల్లా కమిటీ నిర్ణయం మేరకు సమావేశాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. కార్పోరేట్ పాఠశాలలైన నారాయణ, చైతన్య, భాష్యం, అలాగే ఎస్ డిఆర్, గుడ్ షెపర్డ్ ఎల్ కేఆర్ యాజమాన్యాలు పాత్రికేయుల పిల్లల ఫీజు రాయితీ కల్పించాలని కోరారు. ఏపీయుడబ్ల్యుజే సభ్యుల పిల్లలు చదివే పాఠశాలల యాజమాన్యాలకు తమ అసోసియేషన్ తరుపున దరఖాస్తు అందించాలన్న బడ్జెట్, కార్పోరేట్ పాఠశాలల యాజమాన్యాల ప్రతిపాదనల మేరకు ఆయా యాజమాన్యాలకు అందిస్తామని అన్నారు. ప్రభుత్వ జీవో ప్రకారం ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో కొంత మేర ఉచిత విద్య అందించాల్సి ఉంటుందని, ఆ జాబితాలో పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీ అందిస్తే పాత్రికేయుల కుటుంబాల్లో వెలుగులు నింపినవారు అవుతారన్నారు. ఈ సమావేశంలో ఏపీయూ డబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి ఉస్మాన్, విజయ్ కుమార్, నారాయణ పాండే, కాంట్రాక్టర్ ఆరీఫ్, నాగేశ్వరరెడ్డి, దైవాదీనం, నెరవాటి రోహిత్, బోగేశ్వరరెడ్డి, వాసవి రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే గురుకులంలో ఇంటర్ ప్రవేశాల దరఖాస్తులకు స్వీకరణ




**ఆదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 30 (రిపబ్లిక్ న్యూస్):-**
తెలంగాణ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయ సొసైటీ పరిధిలోని జూనియర్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్ ఫస్టియర్ ప్రవేశానికి ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లుగు మహాత్మ జ్యోతిబాపూలే గురుకులం బాలుర నర్సాపూర్‌ఏ ఇచ్చోడ ప్రిన్సిపల్ ఆర్ నారాయణ బుధవారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మా గురుకుల జూనియర్ కళాశాలలు ఉన్న కోర్సులు ఎం.పీ.సీ,బై.పి.సి, హెచ్. ఈ. సి అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ విద్య సంవత్సరంలో 10వ తరగతి ఉత్తీర్ణులైనా విద్యార్థులు మాత్రమే ఈ ప్రవేశానికి అర్హులని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు మే 12వ తేదీ వరకు సొసైటీ అధికారిక వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని, (ముఖ్య సూచిక ) ఇంతకు పూర్వం ఎం జె పి లో చదివిన పదవ తరగతి విద్యార్థులు నేరుగా ఆఫ్లైన్లో అప్లై చేసుకునే వెసులుబాటు కలదు మరిన్ని వివరాల కోసం వెబ్ సైట్ **mjptbcwreis.telangana.gov.in** సందర్శించాలి లేదంటే కళాశాలకు వచ్చి సంప్రదించగలరునీ తెలిపారు. ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ మరియు పదో తరగతి ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించడం జరిగింది. ఈరోజు వెలువడిన పదో తరగతి ఫలితాల్లో అద్భుతమైన ఫలితాలు సాధించిన మా ఆణిముత్యాలు ఎస్ విగ్నేష్, 566/600, మణికంఠ రెడ్డి, 558/600, అంజు కుమార్లు 558/600 స్కూల్ టాపర్ లుగా నిలుచారని ప్రిన్సిపల్ రత్నపురం నారాయణ ఒక ప్రకటన తెలిపారు

# నూతన వధూవరులకు పిఎస్ఆర్ అభిమానుల ఆశీర్వాదం



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని పొనుగోటి శ్రీనివాసరావు వీరాభిమాని అంబారిపేట గ్రామానికి చెందిన బోరకుంట కిష్టయ్య కూతురు అనూష- శ్రీనివాస్ నూతన వధూవరుల వివాహ వేడుకల్లో అంబారిపేట గ్రామ పిఎస్ఆర్ అభిమాని, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎలుక రాజు యాదవ్ ఆధ్వర్యంలో వివాహ వేడుకల్లో పాల్గొన్న నాయకులు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పీఎస్ఆర్ అభిమానులు తనుగుల సత్యనారాయణ గౌడ్, దుంపేటి చంద్రయ్య, అల్లంల రాయమల్లు యాదవ్,, ఎలుక నర్సయ్య యాదవ్, ఎలుక చిన్న రామయ్య యాదవ్, ఎలుక అంజయ్య యాదవ్, బొంగాని సత్తయ్య గౌడ్, జువ్వ లక్ష్మణ్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పీఎస్ఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మే 1వ తేదీ నుండి కళారాధన ఉచిత శిక్షణా శిబిరం

**. శిక్షకులతో ఏర్పాట్లపై సమీక్షా సమావేశం**

**. 23 వ సంవత్సరం "కళా సాధన" పేరిట ఉచిత లలిత కళల శిక్షణా శిబిరాలు**

**- మే 1వ తేదీ నుండి 31 వరకు. . మే 31వ తేదీ శిక్షణ పొందిన వారిచే ముగింపు ఉత్సవంలో ప్రదర్శనలు**



**కళారాధన వేసవి శిక్షణ శిబిరాల శిక్షకులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ.**

నంద్యాల ఏప్రిల్ 30( రిపబ్లిక్ న్యూస్) :
కళారాధన సాంస్కృతిక సంస్థ, నంద్యాల ఆధ్వర్యంలో గత 23 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత లలిత కళలు,క్రీడల వేసవి శిక్షణ శిబిరం ఈ సంవత్సరం మే ఒకటవ తేదీ నుండి మే 31 వ తేదీ వరకు "కళా సాధన -20 25"పేరిట నంద్యాల కే.ఎన్.ఎం. మున్సిపల్ స్కూల్ ఆవరణలో నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదన రావు,డాక్టర్ రవి కృష్ణ క్యాంపు కోఆర్డినేటర్ పత్తి రంగనాథ్ లు శిక్షణ శిబిరంలో శిక్షణ ఇచ్చే కోచ్ లతో ఏర్పాట్లపై బుధవారం కళారాధన కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షకులు క్రమశిక్షణతో బాలలకు కళలలో సాధన చేయించాలని, వారిలో లలిత కళల పట్ల ఆసక్తిని పెంపొందించి వారిలో ఉన్న సృజనాత్మక శక్తుల్ని గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. శిక్షణ శిబిరం లో శాస్త్రీయ నృత్యం,ఆధునిక నృత్యం, శాస్త్రీయ సంగీతం, లలిత సంగీతం,వాద్యసంగీతంలో గిటార్,కీబోర్డ్,మిమిక్రీ, వెంట్రిలాక్విజం,చిత్రలేఖనం, చక్కటి చేతిరాత ,హస్తకళలు, సోప్ కార్వింగ్,ఫ్యాబ్రిక్ పెయింటింగ్,పద్య పఠనం, సంస్కృత శ్లోకాలు,కవితా గానం,కవితా రచన, చదరంగం,కరాటే, టైక్వాండో, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలలో 22 మంది కోచ్ లతో శిక్షణా శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.మే 31 వ తేదీన ముగింపు ఉత్సవం లో శిక్షణ పొందిన బాలబాలికల ప్రదర్శనలు రూపొందించాలని సూచించారు శిబిరంలో పాల్గొన్న ప్రతి వారికి ప్రశంసా పత్రం అందజేస్తామని,శిబిరంలో శిక్షణ పొందడానికి,ముగింపు ఉత్సవంలో ప్రదర్శనలు ఇవ్వడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరంలేదనీ, అవసరమైన అన్ని ఏర్పాట్లు కళారాధన చేస్తుందని,ఈ రకంగా పూర్తి ఉచితంగా, ఇన్ని అంశాలలో, ఇంతమంది శిక్షకులతో గత 25 సంవత్సరాలలో కోవిడ్ సమయంలో రెండు సంవత్సరాలు మినహాయించి 23 సంవత్సరాలు క్రమం తప్పకుండా నిర్వహించిన సంస్థ భారత దేశంలో కళారాధన మాత్రమేనని అన్నారు. వేసవి సెలవులను బాలలు, యువత సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. కళలు, క్రీడలు బాలల మానసిక,వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని తద్వారా చదువులో కూడా రాణించడానికి అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో కళారాధన యువజన విభాగం అధ్యక్షుడు మరియు శిబిరం ప్రోగ్రాం కోఆర్డినేటర్ రంగనాథ్, కోచ్ లు గణేష్ ,కళ్యాణి, లలితా సరస్వతి, సుభాషిని, ప్రజ్వల, మానస,రజాక్, సుదర్శనం, బాలకృష్ణ, నాగేంద్ర, రాజేంద్ర,బాల స్వామి,శివకుమార్, సతీష్ ,మధు, రాజా, తరుణ్, సీతారాం,రాజ్ కుమార్, సత్యనారాయణ, రామసుబ్బయ్య, వెంకట రాజు, ఫణి సాయి, దామోదర్, సమీర్, శబరి, నిలయ్ రాజ్ పాల్గొన్నారు. ఇతర వివరాలకు ఫోన్లో సంప్రదించాలని సూచించారు. నెంబర్లు:8309735050,9959307424.

# అభిమాని వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30( రిపబ్లిక్ న్యూస్):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని పాత గూడూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పు రాజయ్య అన్న ఉప్పు మల్లేశం లక్ష్మీ దంపతుల కుమారుడు ఉప్పు సాగర్ - శ్రీలత ల వివాహ మహోత్సవ వేడుకల్లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమ కారుడు ఉప్పు రాజయ్య, నాయకులు ఏలేటి కృష్ణారెడ్డి, మారం జలంధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.ద

# ఉద్యోగ భద్రత కల్పించాలి








**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 30 (రిపబ్లిక్ న్యూస్)**
వైద్య ఆరోగ్య శాఖ లోని NHM కింద CHOలుగా పని చేస్తున్న గత 2 సంవత్సరాలుగా జీతాభాత్యాల విషయంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నాము, దీనికి సమబంధించి మా న్యాయమైన డిమాండ్ల సాధన కోసం APMCAదశాల వారిగా చేపట్టిన నిరసన కార్యక్రమం లో భాగంగా ఈనెల 24,25 తేదిన విజయవాడ నడిబొడ్డున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న CHOs అందరూ మహా ధర్నా చేసినప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో నిరవధిక సమ్మె కార్యక్రమం చేయడం జరిగింది. వైద్య ఆరోగ్య శాఖ లోని %NHM% కింద %CHO%లుగా పని చేస్తున్న గత 2 సంవత్సరాలుగా జీతాభాత్యాల విషయంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నామని, దీనికి సమబంధించి మా న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన శాంతియుతమైన నిరసన కార్యక్రమం లో భాగంగా ఈరోజు మా %జీఅశ్రీశ్రీఖ జ్ఞుఖతీఅఎఅశ్రీశీ జనూ శ్రీబ ఖఅఝుతీబ ఎష్ఠుతీఞు% కార్యక్రమం చేయడం జరిగింది.6 సంవత్సరాలు దాటిన %జనూ% లను క్రమంబద్దికరించాలి, %చీఎవీ% లోని ఇతర ఉద్యోగులతో సమానంగా 23% ఇంక్రిమెంట్ ఇవ్వాలి, ప్రతి నెల శాలరీ తో పాటు ఇన్సెంటివ్ ఇవ్వాలి, ప్రతి సంవత్సరం 5% ఇంక్రిమెంట్ ఇవ్వాలి, ఆర్ధికమైన మరియు ఆర్ధికేతర సమస్యలను తీర్చే విధంగా హామీ ఇవ్వాలి. ఈ డిమాండ్ లను తీర్చే వరకు మేము శాంతియుతమైన నిరసనలు కొనసాగిస్తామని తెలియచేస్తున్నాను

# సిఎస్‌గా రామకృష్ణారావు బాధ్యతలు స్వీకరణ

## అభినందనలు తెలిపిన మాజీ సిఎస్ శాంతికుమారి





హైదరాబాద్,ఏప్రిల్ 30( రిపబ్లిక్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె. రామకృష్ణారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత సిఎస్ శాంతి కుమారి పదవీవిరమణ చేయడంతో.. రామకృష్ణారావును ప్రభుత్వం నూతన సిఎస్ గా నియమించింది. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వచ్చే ఆగస్టులో ఆయన పదవీ విరమణ చేయనున్నారు. ఆయన తన సర్వీసులో నల్లగొండ జాయింట్ కలెక్టర్‌గా, గుంటూరు జిల్లా కలెక్టర్‌గా, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ డైరెక్టర్ జనరల్‌గా, 2016 నుంచి ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శిగా పనిచేశారు. 2021 నుంచి ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న కుడ్లిగి రామకృష్ణారావు బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సిఎస్ శాంతికుమారితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. కొత్త సిఎస్‌కు ఆమె అభినందనలు తెలిపారు.

# కులగణనపై తెలంగాణ మాట చెల్లింది

### కేంద్ర నిర్ణయంతో రాహుల్ విజన్ సాకారం -కేంద్రానికి సిఎం రేవంత్ కృతజ్ఞతలు

హైదరాబాద్,ఏప్రిల్ 30( రిపబ్లిక్ న్యూస్):
కుల గణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర క్యాబినెట్‌కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం నిర్ణయంతో రాహుల్ గాంధీ విజన్ సాకారం కాబోతోందని పేర్కొన్నారు. రాహుల్ విపక్షంలో ఉండి కూడా కేంద్ర విధానాన్ని ప్రభావితం చేశారు. దేశంలో కులగణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే. రాహుల్ విజన్‌తో రాష్ట్రంలో కులగనణ చేపట్టాం. కులగణన కోసం కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పోరాడింది. రాష్ట్ర కాంగ్రెస్ నేతలు దిల్లీలోనూ ఆందోళన చేశారు. తెలంగాణ చేసింది.. దేశం అనుసరిస్తోందని మరోసారి రుజువైందని అన్నారు.కులగణనపై కేంద్రం తీసుకున్న నిర్ణయం పై తాజాగా స్పందించారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా కులగలను చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని, భారత్ జోడో యాత్రలో చెప్పిన మాట ప్రకారం కులగణన చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం అసెంబ్లీ తీర్మానం చేశామని, ప్రతిపక్షంలో ఉన్న



రాహుల్ గాంధీ విజన్ అమలులోకి వచ్చిందని ఈ సందర్బంగా తెలిపారు. తెలంగాణ నిర్ణయాన్ని దేశం అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందని, కులగణన చేయాలని కేంద్ర నిర్ణయించడానికి స్వాగతిస్తున్నామని ఆయన అన్నారు. ఈ విషయమై సీఎం ప్రధాని మోడీకి, కేంద్ర మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే జాతీయ జనగణన లో కుల గణన చేర్చడం తెలంగాణ ప్రభుత్వ విజయం అని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కుల గణన రాష్ట్ర వ్యాప్తంగా అమలు జరిగి చట్టం చేసి 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసి పంపింది. కేంద్ర ప్రభుత్వం బీసీ లకు తెలంగాణ లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేశామని పొన్నం తెలిపారు. కులగణన చేసి తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారిందని, ఇప్పుడే కేంద్ర ప్రభుత్వ జన గణన ద్వారా జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామని ప్రకటించింది. ఇది తెలంగాణ ప్రభుత్వ, ప్రజల విజయమని ఆయన అన్నారు. 1931లో బ్రిటిష్ కాలంలో జాతీయ స్థాయిలో కుల గణన జరిగిందని.., ఇది రాష్ట్ర ప్రభుత్వ విజయం సహకరించిన ముఖ్యమంత్రికి ,ఉప ముఖ్యమంత్రికి సహచర మంత్రులకు, పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ విషయం ఆలస్యమైన చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలని, రాబోయే జనగణనలో కుల గణన చేస్తామని చెప్పడం బలహీన వర్గాల మంత్రిగా మీకు అభినందనలు కృతజ్ఞతలు అంటూ వ్యాఖ్యానించారు.

## వైభవంగా దేవినేని కుమారుడి వివాహం



విజయవాడ,ఏప్రిల్ 30( రిపబ్లిక్ న్యూస్):
తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడి వివాహ వేడుక ఘనంగా జరిగింది. నగర శివారు కంకిపాడులో జరిగిన ఈ వేడుకకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేశ్ తో పాటు- తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ముఖ్యనేతలు హాజరయ్యారు. నూతన వధూవరులు నిహార్, సాయి నర్మదలను వారు ఆశీర్వదించారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి విజయవాడ చేరుకున్న రేవంత్‌రెడ్డికి హెలిప్యాడ్ వద్ద ఏపీ మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్‌రెడ్డి స్వాగతం పలికారు. రేవంత్, మంత్రి నారా లోకేశ్ కలిసి వివాహ వేడుక వద్దకు వచ్చారు.

--------

## సింగిల్ బెంచ్ ఉత్తర్వులు రద్దుచేయం

### టిజిపిఎస్సీ పిటిషన్‌పై హైకోర్టు స్పష్టీకరణ

హైదరాబాద్,ఏప్రిల్ 30( రిపబ్లిక్ న్యూస్):



తెలంగాణలో గ్రూప్-1 నియామకాలను తాత్కాలికంగా నిలిపి వేయాలంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. గ్రూప్ 1 వ్యవహారంపై టీజీపీఎస్సీ అప్పీల్‌పై హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలంటూ టీజీపీఎస్సీ పిటిషన్ దాఖలు చేయగా.. అందుకు సీజే ధర్మాసనం నిరాకరించింది. సింగిల్ బెంచ్‌లో విచారణ దృష్ట్యా జోక్యం చేసుకోలేమని సీజే ధర్మాసనం స్పష్టం చేసింది. అనంతరం విచారణను గురువారానికి వాయిదా వేసింది. గ్రూప్ 1 మెయిన్స్ మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. మెయిన్స్ పరీక్షల మూల్యాంకనం సరిగా చేయలేదని, పరీక్ష కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు పాటించలేదని పిటిషనర్లు ఆరోపించారు. దీనిపై ఇటీ-వల విచారణ చేపట్టిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు ధర్మాసనం.. నియామకాలు తాత్కాలికంగా నిలిపివేయాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ధ్రువపత్రాల పరిశీలన చేసుకునేందుకు మాత్రం అవకాశం కల్పించింది. అయితే, ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ టీజీపీఎస్సీ సీజే ధర్మాసనంలో పిటిషన్ దాఖలు చేసింది.

## ఏపీసీసీ కార్యాలయంపై కోడిగుడ్లతో దాడి...

**షర్మిలకు వ్యతిరేకంగా నినాదాలు**

**పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం మోదీపై షర్మిల విమర్శలు**

**విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయం ముట్టడికి బీజేపీ శ్రేణుల యత్నం**

**బీజేపీ, కాంగ్రెస్ శ్రేణుల మధ్య వాగ్వాదం**

విజయవాడ,ఏప్రిల్ 30( రిపబ్లిక్ న్యూస్):
విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి ఘటనపై కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో పార్టీ కార్యాలయాన్ని బీజేపీ శ్రేణులు ముట్టడించే ప్రయత్నం చేశాయి.



షర్మిల వ్యాఖ్యలను నిరసిస్తూ బీజేపీ నేతలు, కార్యకర్తలు ఆమెకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రధాని మోదీపై చేసిన వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.
దీనికి ప్రతిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో కొందరు బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ కార్యాలయంపై కోడిగుడ్లతో దాడి చేశారు. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారుతుండటంతో పోలీసులు వెంటనే జోక్యం చేసుకున్నారు. ఇరువర్గాలను చెదరగొట్టారు. కార్యాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించిన కొందరు బీజేపీ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు సకాలంలో స్పందించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.
పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో షర్మిల మాట్లాడుతూ... దేశ నిఘా వ్యవస్థలు ప్రధాని మోదీ కోసం పనిచేస్తున్నాయని, ఈ దాడికి బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

### తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల పెంపువిబజన చట్టం ప్రకారం పెంచాలన్న పిటిషనర్

# విచారణ చేసి తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ,ఏప్రిల్ 30( రిపబ్లిక్ న్యూస్): :తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య పెంపు విషయంలో సుప్రీంకోర్టులో కీలక విచారణ జరిగింది. ఈ విషయంపై దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టి, తీర్పును రిజర్వు చేసింది. ఈ కేసు రాజకీయ, రాజ్యాంగ దృష్ట్యా రెండు రాష్ట్రాలకు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా నిలిచింది.ఆంధ్రప్రదేశ్ రీ ఆర్గనైజేషన్ యాక్ట్, 2014లోని సెక్షన్ 26 ప్రకారం, ఏపీ, తెలంగాణలో అసెంబ్లీ సీట్ల సంఖ్యను పెంచాలని చట్టం సూచిస్తుంది. ఈ నిబంధన అమలు చేయాలని కోరుతూ డాక్టర్ కె. పురుషోత్తమ్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ చట్టం ప్రకారం, రెండు రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల, రాజకీయ ప్రాతినిధ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గాల సంఖ్యను సమీక్షించి పెంచాల్సి ఉంటుంది. అయితే, గత కొన్నేళ్లుగా ఈ నిబంధన అమలు కాకపోవడంతో




ఈ పిటిషన్ దాఖలైంది.
డాక్టర్ పురుషోత్తమ్ రెడ్డి తన పిటిషన్‌లో కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం సెక్షన్ 26ను అమలు చేయడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ఈ నిబంధనను అమలు చేయాలని కేంద్రానికి, ఎన్నికల సంఘానికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. ఈ విషయంపై గతంలో కూడా సుప్రీంకోర్టులో చర్చలు జరిగినప్పటికీ, తాజా విచారణ అంశం చర్చనీయాంశంగా మారింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కె.సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటీషన్‌పై విస్తృతంగా వాదనలు చేసింది. పిటిషనర్ తరపున వాదిస్తూ, రెండు రాష్ట్రాల్లో జనాభా వృద్ధి, భౌగోళిక అవసరాల ఆధారంగా అసెంబ్లీ సీట్ల సంఖ్య పెంచడం తప్పనిసరి అని ప్రస్తావించారు. ఏపీలో ప్రస్తుతం 175 అసెంబ్లీ సీట్లు-, తెలంగాణలో 119 సీట్లు- ఉన్నాయి. ఈ సంఖ్యను పెంచితే, ప్రజాప్రతినిధుల సంఖ్య పెరిగి, రాజకీయ ప్రాతినిధ్యం మరింత సమర్థవంతంగా ఉంటుందని వాదించారు. కేంద్ర ప్రభుత్వం తరఫున వాదనలు విన్న ఎన్నికల సంఘం తమ స్థానాన్ని సమర్థించుకుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 170 ప్రకారం, 2026 తర్వాత జనాభా లెక్కల ఆధారంగానే నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని వారు వాదించారు. అంతకుముందు సీట్ల పెంపు కోసం రాజ్యాంగ సవరణ అవసరమని, ఇది సంక్లిష్టమైన పక్రియ అని పేర్కొన్నారు.

## కులగణన సర్వే చారిత్రక నిర్ణయం : కేంద్రమంత్రి బండి సంజయ్

హైదరాబాద్,ఏప్రిల్ 30( రిపబ్లిక్ న్యూస్):
దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతోపాటు- కుల గణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సాహసోపేత నిర్ణయం తీసుకున్న ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలగబోతోందని, అత్యంత శాస్త్రీయంగా కేంద్రం నిర్వహించే ఈ సర్వేలో కులాల వారీగా ఎంత జనాభా ఉందో నిక్కచ్చిగా తెలుతుందని.. తద్వారా ఏ కులానికి నష్టం వాటిల్లకుండా రిజర్వేషన్ల అమలులో న్యాయం జరిగే అవకాశముందని వివరించారు.ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్ విజయమంటూ ఆ పార్టీ నేతలు ప్రచారం చేసుకోవడం సిగ్గు చేటని అన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ కుల గణనకు వ్యతిరేకి. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఏనాడూ దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించకపోవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. జనగణన సమయంలో కూడా కులాన్ని చేర్చలేదుని.. కులగణన చేపట్టాలంటూ 2010లో దేశవ్యాప్తంగా చాలా



రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తే ఈ అంశంపై మంత్రుల బృందాన్ని నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నియమించింది. కానీ, కుల గణనకు బదులుగా సర్వే మాత్రమే నిర్వహించాలని నిర్ణయించిందే తప్ప శాస్త్రీయ పద్దతిలో కులగణన నిర్వహించనే లేదు. కేవలం ఓటు- బ్యాంకు రాజకీయాల కోసమే కులగణన అంశాన్ని కాంగ్రెస్ లేవనెత్తుతుందే తప్ప ఆ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అన్నారు. మోడీ సర్కార్ నిర్ణయం కాంగ్రెస్ ఘనతే అయితే డూప్లికేట్ గాంధీల ఏలుబడిలో కులగణన ఎందుకు చేయలేదో సమాధానం రాహుల్ గాంధీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు.
తెలంగాణసహా కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించిన ఈ కులగణన సర్వేలో పారదర్శకత లేనేలేదని అన్నారు. రాజకీయ లబ్ది కోసమే సర్వేలు నిర్వహిస్తూ తమకు అనుకూలమైన కులాల జనాభా పెంచుతూ, ఇతర కులాల జనాభాను తగ్గించే చూపే ప్రయత్నం చేశాయని.. తద్వారా సమాజంలో కులాల మధ్య కుమ్మలాటలు, అస్థిర పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ- రాబోయే జనాభా లెక్కింపులో కుల గణనను చేర్చాలని ఈరోజు నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. కేంద్ర నిర్ణయాన్ని రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు, కుల సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు స్వాగతిస్తూ సహకరించాలని విజ&ఝప్తి చేస్తున్నట్లు- తెలిపారు.

## ఎల్‌వోసి వద్ద వరుసగా పాక్ కవ్వింపులు

### ధీటుగా జవాబు ఇస్తున్న భారత్ సైన్యం

శ్రీనగర్,ఏప్రిల్ 30( రిపబ్లిక్ న్యూస్): జమ్మూకశ్మీర్‌లో పాకిస్తాన్ కవ్వింపు చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎల్‌వోసీ వెంబడి పాక్ సైన్యం కాల్పులకు తెగబడుతున్నది. దీంతో అప్రమత్తమైన భారత సైన్యం పాక్‌కు ధీటుగా బదులిస్తున్నారు. ఈ నెల మంగళ-బుధ వారాల్లో నౌషేరా, సుందర్‌బానీ, అఖ్నూర్ సెక్టార్లలో నియంత్రణ రేఖ వెంబడి పాకిస్తాన్ ఆర్మీ రెచ్చగొట్టేలా కాల్పులు జరిపాయి. భారత ఆర్మీ సైనికులు వేగంగా
స్పందించి ధీటు-గా బదులిచ్చిందని సైన్యం పేర్కొంది. భారత్ - పాకిస్తాన్ మధ్య జమ్మూకశ్మీర్ ప్రాంతంలోని సరిహద్దును వేరు చేసే సైనిక నియంత్రణ రేఖ లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద పాక్ వరుసగా కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడం ఇది ఆరోసారి. ఈ నెల ఏప్రిల్ 22న పహల్గాంలో పాక్ ఉగ్రవాదులు 26మంది పర్యాటకులపై కాల్పులు జరిపి అత్యంత కిరాతకంగా చంపారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఎలోవోసీ వెంబడి పాక్ సైన్యం కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉన్నది. ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్ భయాందోళనకు గురవుతున్నారు. ప్రతిరోజూ ఆ దేశానికి చెందిన మంత్రులు భారత్‌తో పాటు- దాడుల గురించే మాట్లాడుతూ వస్తున్నారు. ఈక్రమంలో ఆ దేశ సైన్యం సైతం సరిహద్దుల వెంట నిరంతరం కాల్పులు విరమణను ఉల్లంఘిస్తూ వస్తున్నది. ఈ క్రమంలోనే వరుసగా ఆరవ రోజు కాల్పులు జరుపుతూ వచ్చింది.

## కర్రెగుట్టలను స్వాధీనం చేసుకున్న బలగాలు

### జాతీయ జెండా ఎగురేసిన జవాన్లు



ములుగు,ఏప్రిల్ 30( రిపబ్లిక్ న్యూస్): తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని బీజాపూర్ జిల్లాలోని కర్రెగుట్టల్లో మావోయిస్టు నేతలను లక్ష్యంగా చేసుకొని చేపట్టిన ఆపరేషన్ 9వ రోజుకు చేరుకుంది. ఈ ఆపరేషన్‌లో భాగంగా కర్రెగుట్టలను భద్రతాబలగాలు తమ అధీనంలోకి తెచ్చుకున్నాయి. కర్రెగుట్టపై పూర్తి పట్టును సాధించడంతో ఆపరేషన్ కగార్ సక్సెస్ అయింది. 10 వేలకు పైగా సాయుధ బలగాలలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. వేల అడుగుల ఎత్తులోని కర్రెగుట్టల్లో శిఖరం వరకు చేరుకున్న బలగాలు బుధవారం జాతీయ పతాకాన్ని ఎగురవేస్తూ కనిపించాయి. సీఆర్‌పీఎఫ్ నేతృత్వంలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన డీఆర్‌జీ, బస్తర్ ఫైటర్స్, కోబ్రా బలగాలు పెద్ద సంఖ్యలో తెలంగాణ సరిహద్దులోని కొత్తపల్లి నుంచి ఛత్తీస్‌గఢ్‌లోని పూజారికాంకేరు, నంబి, గల్‌గం, నడిపల్లి ల్లో పెద్ద ఎత్తున ఆపరేషన్ చేపడుతున్నాయి. ఈ ఆపరేషన్‌నేరుగా ఐబీ చీఫ్ రాయపూర్ నుంచి పర్యవేక్షించారు. ఇప్పటికే కర్రెగుట్టను పోలీసు భద్రతా బలగాలు అష్టదిగ్బంధనం చేసి ఆ ఏరియాల్లో మావోయిస్టులు అమర్చిన 150కు పైగా ఐఈడీలను స్వాధీనం చేసుకున్నాయి.

# నాని 'హిట్ 3' సినిమా టికెట్ ధరల పెంపు..

## ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్




నేచురల్ స్టార్ నాని, శ్రీనిధి శెట్టి జంటగా నటించిన యాక్షన్ థ్రిల్లర్ చిత్రం 'హిట్ 3'. హిట్ సిరీస్‌లో భాగంగా వస్తున్న మూడో చిత్రానికి శైలేష్ కొలను దర్శకత్వం వహించారు. ఈ సినిమా రేపు (మే 1న) ప్రేక్షకుల ముందుకు వస్తోంది. అయితే, ఈ మూవీకి ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. టికెట్ ధర పెంపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో టికెట్‌పై రూ. 50 (జీఎస్టీతో కలిపి), మల్టీప్లెక్సుల్లో రూ. 75 (జీఎస్టీతో కలిపి) పెంచుకునేందుకు అనుమతి ఇచ్చింది. ఈ పెరిగిన ధరలు వారం రోజుల పాటు అమలులో ఉంటాయని ఉత్తర్వులలో పేర్కొంది. ఇక, ఈ చిత్రాన్ని వాల్ పోస్టర్ సినిమా, యునాన్మిస్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. మిక్కి జే మేయర్ సంగీతం అందిస్తున్నారు. ఇటీవలే సెన్సార్ పూర్తి చేసుకున్న హిట్ 3కు సెన్సార్ బోర్డు ఏ సర్టిఫికేట్ జారీ చేసింది. 2.37 గంటల రన్‌టైమ్‌తో సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# రజనీకాంత్ చెప్పిన మాటే

## నన్ను సక్సెస్ చేసిందనుకుంటా: వెంకటేశ్



విక్టరీ వెంకటేశ్ తన సినీ ప్రస్థానం, వ్యక్తిగత అభిరుచులపై ఎప్పుడూ ఆసక్తికరంగా స్పందిస్తుంటారు. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ, కుటుంబ ప్రేక్షకులకు దగ్గరగా ఉంటూ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో, తన కెరీర్‌ను, ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేసిన ఓ కీలక విషయాన్ని ఆయన పంచుకున్నారు. సూపర్ స్టార్ రజనీకాంత్ తనకు ఇచ్చిన ఓ అమూల్యమైన సలహా గురించి వెంకటేశ్ వెల్లడించారు.తాను చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన తొలినాళ్ల నుంచి రజనీకాంత్‌తో తనకు మంచి అనుబంధం ఉందని వెంకటేశ్ గుర్తుచేసుకున్నారు. రజినీకాంత్ తన తండ్రి రామానాయుడుతో కూడా సినిమాలు చేశారని చెప్పారు. ఆ సమయంలో రజనీకాంత్ తనకు ఒక ముఖ్యమైన మాట చెప్పారని వెల్లడించారు."సినిమా విడుదల సమయంలో నీ పోస్టర్లు వేశారా, భారీ కటౌట్లు పెట్టారా అనే విషయాల గురించి ఎక్కువగా ఆలోచించవద్దు. పోస్టర్‌లో నీ ముఖం సరిగ్గా కనిపిస్తుందా లేదా అని కూడా పట్టించుకోవాల్సిన పనిలేదు. నువ్వు చేయాల్సిందల్లా మంచి కథలు ఎంచుకుని, మంచి సినిమాలు చేయడం. అవే నిన్ను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్తాయి" అని రజనీకాంత్ హితవు పలికినట్లు వెంకటేశ్ వివరించారు.రజనీకాంత్ చెప్పిన ఆ మాటలనే తాను స్ఫూర్తిగా తీసుకున్నానని వెంకటేశ్ పేర్కొన్నారు. అప్పటినుంచి ప్రచారం, పోస్టర్లు, కటౌట్ల వంటి ఆర్భాటాలకు తాను పెద్దగా ప్రాధాన్యం ఇవ్వలేదని స్పష్టం చేశారు. "కేవలం మంచి కథలను ఎంచుకోవడం, నాణ్యమైన చిత్రాలు చేయడంపైనే నా పూర్తి ఏకాగ్రత ఉంటుంది. అదే నన్ను ఈ రోజు ఈ స్థాయిలో నిలబెట్టిందని నేను గట్టిగా నమ్ముతున్నాను" అంటూ తన విజయ రహస్యాన్ని పంచుకున్నారు. తాను మొదటి నుంచి ఆధ్యాత్మిక భావనలకు అధిక ప్రాధాన్యత ఇస్తానని, ఈ విషయంలో రజనీకాంత్‌తో తనకు సారూప్యత ఉందని కూడా వెంకటేశ్ ఈ సందర్భంగా తెలిపారు.

# 'కొరియన్ కనకరాజు'. కోసం జాంబీ ఐటెం...!



వరుణ్ తేజ్ హీరోగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందుతున్న హర్రర్ కామెడీ మూవీ 'కొరియన్ కనకరాజు'. ఈ సినిమాను ఇటీవల ప్రారంభించారు. కొన్ని రోజుల క్రితం సినిమా షూటింగ్ ప్రారంభంకు సంబంధించిన వీడియోను విడుదల చేసి అందరి దృష్టిని ఆకర్షించారు. అనౌన్స్మెంట్ వీడియోతోనే సోషల్ మీడియాలో సినిమా గురించి పాజిటివ్ బజ్ కలిగేలా మేకర్స్ చేశారు. ఈ సినిమాలో వరుణ్ తేజ్‌తో పాటు కీలక పాత్రలో కమెడియన్ సత్య కనిపించబోతున్నాడు. అనౌన్స్మెంట్ వీడియలో ఆయన కామెడీ నవ్వు తెప్పించింది. ఈ మధ్య కాలంలో సత్య నటించిన సినిమాలకు మంచి స్పందన దక్కుతోంది. అతడి కామెడీకి మంచి మార్కులు దక్కుతున్నాయి. అందుకే ఈ సినిమాలో ఆయన కామెడీ ఆకట్టుకునే అవకాశాలు ఉన్నాయి.కొరియన్ కనకరాజు సినిమాలో వరుణ్ తేజ్‌కి జోడీగా రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెల్సిందే. ఇటీవలే ఆమె షూటింగ్‌లో పాల్గొన్నట్లు సమాచారం అందుతోంది. సినీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాలో మరో హీరోయిన్ కూడా కనిపించబోతుంది. ఆ హీరోయిన్ మరెవ్వరో కాదు దక్ష నాగర్కర్. ఆ మధ్య తేజ సజ్జా, ప్రశాంత్ వర్మల కాంబోలో వచ్చిన జాంబీ రెడ్డి సినిమాలో హీరోయిన్‌గా నటించి మెప్పించిన దక్ష ఆ తర్వాత పలు సినిమాల్లో చిన్నా చితకా పాత్రల్లో కనిపిస్తూ వస్తుంది. ఆ మధ్య నాగార్జున, నాగ చైతన్య సినిమా బంగార్రాజులో ప్రత్యేక పాటలో కనిపించడం ద్వారా మరింత పాపులారిటీని సొంతం చేసుకుంది.గత ఏడాది లవ్ మి, స్వాగ్ సినిమాల్లో నటించిన ఈ అమ్మడు తాజాగా కొరియన్ కనకరాజు సినిమాలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. హీరోయిన్‌గా కాకుండా ఒక ఐటెం సాంగ్‌లో ఈమె కనిపించబోతుందనే వార్తలు వస్తున్నాయి. ఈమధ్య కాలంలో ఐటెం సాంగ్స్‌లో హీరోయిన్స్ నటిస్తున్నారు. ఐటెం సాంగ్స్ చేసిన హీరోయిన్స్‌కి మంచి గుర్తింపు లభిస్తుంది. కనుక దక్ష నాగర్కర్‌కి కచ్చితంగా మంచి స్పందన వచ్చే అవకాశాలు ఉన్నాయి. మేర్లపాక గాంధీ మంచి కాన్సెప్ట్ ఓరియంటెడ్ సినిమాలను చేస్తాడనే టాక్ ఉంది. కనుక ఆయన సినిమా హిట్ అయితే, ఆ సినిమాలోని ఈ పాటకు మంచి రెస్పాన్స్ దక్కితే తప్పకుండా ముందు ముందు ఈ అమ్మడు టాలీవుడ్‌లో ఐటెం సాంగ్స్ ఆఫర్లు దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి.యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో రూపొందుతున్న కొరియన్ కనకరాజు సినిమాలో వరుణ్ తేజ్ లుక్ నుంచి మొదలుకుని ప్రతి ఒక్కటి చాలా విభిన్నంగా ఉంటుందని మేకర్స్ అంటున్నారు. వరుణ్ తేజ్‌లోని కామెడీ యాంగిల్ ను ఎఫ్ 2, ఎఫ్ 3 లో చూసిన ప్రేక్షకులు మరోసారి ఈ సినిమాలో ఆయన కామెడీ యాంగిల్‌ను చూస్తారని సమాచారం అందుతోంది.

# ఫ్యాన్స్ చేసిన గందరగోళం..

## ఆస్పత్రిలో చేరిన హీరో అజిత్



తమిళ స్టార్ నటుడు అజిత్ గురించి పరిచయం అవసరం లేదు. తమిళనాడుతో పాటు తెలుగురాష్ట్రాల్లో కూడా ఆయనకు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అయితే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అజిత్ పద్మభూషన్ అవార్డును అందుకున్నారు. దీంతో ఆయన సంబరాల్లో మునిగిపోయిన ఆయన ఫ్యాన్స్‌కి తాజాగా చేధు వార్త అందింది. అదేంటంటే.. బుధవారం అజిత్ ఆస్పత్రిలో చేరారు. దీంతో ఆయన ఫ్యాన్స్ తమ అభిమాన నటుడుకి ఏమైందని కంగారు పడుతున్నారు. అయితే అజిత్‌కు ఏం కాలేదని.. ఆయన పిఆర్ టీం ప్రకటించింది.పద్మ అవార్డు అందుకున్న అజిత్.. మంగళవారం తిరిగి చెన్నైకి వచ్చిన సమయంలో ఫ్యాన్స్ ఆయన్ను అభినందించేందుకు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. దీంతో ఎయిర్‌పోర్టులో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఈ ఘటనలో అజిత్ కాలికి స్వల్ప గాయమైందని తెలుస్తోంది. ఈ గాయానికి చికిత్స పొందేందుకే అజిత్ ఆస్పత్రిలో చేరారని.. చికిత్స అయిపోయిన వెంటనే ఆయన్ను డిశ్చార్జి చేస్తారని అజిత్ టీం వెల్లడించింది.

# ఫ్లాప్ డైరెక్టర్ తో వరుణ్..

## ఈసారి రిస్కు లేని కథ!



మెగా హీరో వరుణ్ తేజ్ కెరీర్ ప్రస్తుతం కాస్త సంక్లిష్టంగా సాగుతోంది. గత మూడు సినిమాలు గాండీవదారి అర్జున, ఆపరేషన్ వాలెంటైన్, మట్కా అన్నీ బాక్సాఫీస్ వద్ద ఘోరంగా విఫలమయ్యాయి. ఒకదానికొకటి భిన్నమైన యాక్షన్ నేపథ్యాలతో వచ్చినా, ప్రేక్షకుల్ని ఆకట్టుకోలేకపోయాయి. వరుణ్ తన ప్రయోగాల వల్ల కాస్త తడబడినట్లే కనిపించాడు. ఇప్పుడు మాత్రం చాలా జాగ్రత్తగా, బిజినెస్ సేఫ్ గా ఉండే కథలకే మొగ్గు చూపిస్తున్నాడు. లేటెస్ట్ టాక్ ప్రకారం, వరుణ్ తేజ్ తన కొత్త సినిమా కోసం 'రాధేశ్యామ్', 'జిల్' సినిమాల దర్శకుడు రాధాకృష్ణతో చేతులు కలిపనున్నట్లు తెలుస్తోంది. రాధేశ్యామ్ సినిమా భారీ అంచనాల మధ్య విడుదలై ఫ్లాప్ అయినప్పటికీ, ఆ సినిమా లవ్ స్టోరీ ట్రీట్‌మెంట్ విషయంలో మంచి మార్కులు కొట్టేసింది. ఇప్పుడు అదే నమ్మకంతో వరుణ్, రాధాకృష్ణ చెప్పిన క్లాసికల్ లవ్ స్టోరీ లైన్‌ను ఓకే చేసినట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి బ్యానర్ వివరాలు త్వరలో అధికారికంగా వెలువడనున్నాయి. ప్రస్తుతం వరుణ్ 'కొరియన్ కనకరాజు' అనే సినిమాతో బిజీగా ఉన్నాడు. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్లో శరవేగంగా కొనసాగుతోంది. ఆచార్య సెట్లో ఒక ఐటెం సాంగ్‌ను చిత్రీకరిస్తుండగా, ప్రస్తుత షెడ్యూల్ పూర్తయిన తర్వాత రాధాకృష్ణ ప్రాజెక్ట్ పట్టాలెక్కే అవకాశం ఉంది. వరుణ్ ఈసారి సినిమాల ఎంపికలో స్పష్టమైన మార్పు చూపించాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. వరుణ్ తేజ్ గత సినిమాలపై ఒక విశ్లేషణ చేసుకుంటే, సీరియస్ డ్రామాలు లేదా యాక్షన్ బ్యాక్‌డ్రాప్ ఉన్న కథలు అతనికి కలిసి రాలేదని స్పష్టంగా తెలుస్తోంది. మాస్ కమర్షియల్ ట్రెండ్‌ను అందిపుచ్చుకోవడానికి చేసిన ప్రయోగాలు పెద్దగా ఉపయోగపడలేదు. ఇక ముందుగా ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకునే రొమాంటిక్ కథలతో మళ్ళీ ట్రాక్ లోకి రావాలని చూస్తున్నాడట. అందుకే రాధాకృష్ణ స్టైల్‌లో పక్కా లవ్ స్టోరీని ఎంచుకున్నాడు.

# జాకీ చాన్‌కు విశిష్ట పురస్కారం

## -78వ లోకర్నో ఫిలిమ్ ఫెస్టివల్ జీవన సాఫల్య పురస్కారంకు ఎంపికైన జాకీ చాన్



ప్రముఖ యాక్షన్ స్టార్ జాకీ చాన్ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఆయన నటించిన అనేక యాక్షన్ చిత్రాలు ఆసియాలోనే కాదు, హాలీవుడ్‌లోనూ వసూళ్ల వర్షం కురిపించాయి. ప్రపంచ వ్యాప్తంగా జాకీ చాన్‌కు ప్రత్యేకమైన క్రేజ్ ఉంది.అలాంటి జాకీ చాన్ ఆగస్టు 9న 78వ లోకర్నో ఫిల్మ్ ఫెస్టివల్‌లో జీవన సాఫల్య పురస్కారం అందుకోనున్నారు. లోకర్నో ఫిల్మ్ ఫెస్టివల్ ఆగస్టు 6న ప్రారంభమై 16వ తేదీ వరకు జరగనుండగా, జాకీ చాన్‌ను లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించనున్నారు.

ఈ సందర్భంగా ఫెస్టివల్ ఆర్టిస్టిక్ డైరెక్టర్ జియోన ఎ నజ్జరో మాట్లాడుతూ.. యాక్టర్, ప్రొడ్యూసర్, డైరెక్టర్, స్క్రీన్ రైటర్, యాక్షన్ కొరియోగ్రాఫర్, సింగర్, డేర్ డెవిల్ స్టంట్ మేన్, అథ్లెట్ ఇలా జాకీ చాన్ గురించి చెప్పుకుంటూ పోతే ఎన్నో అంశాలు వెలుగుచూస్తాయని, అంతటి బహుముఖ ప్రజ్ఞాశాలిని గౌరవించడం లోకర్నో ఫిల్మ్ ఫెస్టివల్‌కే ఓ కళ అని పేర్కొన్నారు.గత ఏడాది 77వ లోకర్నో ఫిల్మ్ ఫెస్టివల్ వేదికగా షారూఖ్ ఖాన్‌ను ఇదే పురస్కారంతో సత్కరించారు. ఈసారి లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకుంటున్న జాకీ చాన్ వయస్సు ఇప్పుడు 71 సంవత్సరాలు. గతంలో మాదిరిగా స్టంట్స్ చేయకపోయినా ఇప్పటికీ తన మార్క్ ప్రదర్శిస్తూ మూవీల్లో పాత్రలు పోషించడానికి ఆయన సిద్ధంగా ఉన్నారు.

# ప్రజా రిపబ్లిక్ కథనానికి స్పందన

## పరిమితికి మించిన ఆటోలపై కొరడా రువ్విన పాణ్యం పోలీసులు

### అదుపులోకి తీసుకున్న ఆటోలు



అదుపులోకి తీసుకున్న ఆటో డ్రైవర్లు కు, కూలీలకు కౌన్సిలింగ్ ఇస్తున్న పాణ్యం సి ఐ, కిరణ్ కుమార్ రెడ్డి,


పని కోసం కూలీల ప్రాణాలు పణం

నంద్యాల అర్బన్ ఏప్రిల్ 24( రిపబ్లిక్ న్యూస్) :
వ్యవసాయ కూలీలు నిత్యం వందల సంఖ్యలో పనుల కోసం పొలం బాట పడుతుంటారు ఇందులో భాగంగా వారి తరలింపులో కూలీల మేస్త్రి కాసుల కక్కుర్తితో వారి ప్రాణాలను ఫణంగా పెడుతున్నాడు ఆటోలలో పదిమంది ఎక్కవలసిన ఉండగా సుమారుగా 20 నుంచి 30 మంది ప్రయాణిస్తూ తమ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు ఇప్పటికైనా రవాణా శాఖ అధికారులు వ్యవసాయ కూలీలను ఆటోలలో ఎక్కువ మందిని తరలించకుండా చర్యలు తీసుకొని రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలి

పని కోసం కూలీల ప్రాణాలు పణం శీర్షికన ప్రచురితమైన కథనం

**పాణ్యం ప్రతినిధి,ఏప్రిల్,30,ప్రజా రిపబ్లిక్ న్యూస్,**
మండలం లోని వివిధ గ్రామాలలో మిరప పంటను కోయటానికి వందలాది మంది మహిళలు గత నాలుగు నెలలుగా ఈ ప్రాంతానికి ఆటో, బొలెరో, క్యాంపర్ టాటా ఏస్, లాంటి ట్రాన్స్పోర్ట్ వాహనాలలో ఓవర్ లోడ్ తో పరిమితికి మించి ఒక ఆటోకి 20 నుండి 25 మందిదాకా ప్రయాణం చేస్తున్నారు.తరుచుగా అక్కడక్కడా ప్రమాదాలు జరుగుతుండడం తో జిల్లా సూపరింటెండెంట్ ఆదిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు పాణ్యం




సీఐ. కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ నరేంద్ర కుమార్ రెడ్డి మరియు సిబ్బంది తో ఈ రోజు ఉదయం 18 వాహనాలను అదుపులోకి తీసుకోని డ్రైవర్లకు ఆటోలలో ప్రయాణిస్తున్న రైతుకూలీలకు కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగింది. లైసెన్స్,అర్సి, ఎఫ్సి, పొల్యూషన్, ఇన్సూరెన్స్ లేని వాహనాలకు ఫైన్ వేయటం జరిగింది,మరొక సారి ఇలాగ ఓవర్ లోడ్ తో ప్రయాణం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా

### ఎన్ఫోర్స్మెంట్ వర్క్ లో భాగంగా విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎస్పీ







**నంద్యాల క్రైం, ఏప్రిల్ 30, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్ వర్క్ లో భాగంగా జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా నేరాలు నియంత్రించుటకు శాంతి భద్రతల పరిరక్షణకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారులు వారి వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. అనుమానితులను విచారించి వారి వేలిముద్రాలను మొబైల్ సిస్టం చెక్ డివైస్ ద్వారా పోలీస్ అధికారులు, సిసిఎస్ టీం బృందాలు పరిశీలించడం జరుగుతుంది.సైబర్ క్రైమ్ నేరాలపై, రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు.సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు. రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై తీసుకునే చర్యలలో భాగంగా జరిమానాలు విధించడం జరిగింది.

# మే నెలలో 12 రోజులు బ్యాంకులు బంద్

**కర్నూలు బ్యూరో, ఏప్రిల్ 30 ( రిపబ్లిక్ న్యూస్):**

**ఇంకొన్ని రోజుల్లో మే నెల రాబోతుంది. ఈ నెలలో మీకు ఏదైనా బ్యాంకు పనులు ఉన్నాయా. ఉంటే మాత్రం ఈ సెలవుల గురించి తప్పక తెలుసుకోండి. ఈ క్రమంలో వచ్చే నెలలో ఎన్ని రోజులు బ్యాంకులకు సెలవులు ఉన్నాయి. ఎన్ని రోజులు పనిచేయనున్నాయనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం మే 2025లో 12 రోజులు బ్యాంకులు బంద్ అవుతాయి.**




ఏప్రిల్ నెల ఒక రోజులో ముగియనుంది. ఇదే సమయంలో బ్యాంకులు కూడా ఫుల్ బిజీగా ఉంటాయి. ఈ క్రమంలో మీరు వచ్చే నెలలో ఏదైనా బ్యాంకు పనుల కోసం చూస్తున్నారా. అయితే ఓసారి ఈ సెలవుల గురించి తెలుసుకుని ప్లాన్ చేసుకోండి మరి. ఎందుకంటే బ్యాంకు సెలవుల గురించి తెలుసుకోకుండా వెళితే మీరు ఇబ్బందులు పడే ఛాన్సుంది. మే 2025లో మొత్తం 12నెలలో రోజులు బ్యాంకులు బంద్ ఉంటాయి. ఈ సెలవులు వివిధ రాష్ట్రాలను బట్టి మారుతుంటాయి. కాబట్టి మే నెలలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకారం ఎప్పుడు బ్యాంకులు బంద్ ఉంటాయనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.

**మే 2025లో బ్యాంకు సెలవులు పూర్తి జాబితా**

01 మే (గురువారం) %-% బెలాపూర్, బెంగళూరు, చెన్నై, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అసోం, ఇంఫాల్, కోచి, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, పనాజీ, పాట్నా, తిరువనంతపురం ప్రాంతాల్లో సెలవు

04 మే (ఆదివారం) %-% వారాంతపు సెలవు కారణంగా దేశవ్యాప్తంగా బ్యాంకులు బంద్

09 మే (శుక్రవారం) %-% రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా పశ్చిమ బెంగాల్లో మాత్రమే సెలవు

10 మే (శనివారం)- నెలలో రెండో శనివారం కారణంగా బ్యాంకులు మూసివేయబడతాయి

11 మే (ఆదివారం) %-% వారాంతపు సెలవు కారణంగా దేశవ్యాప్తంగా బ్యాంకులకు హాలిడే

12 మే (సోమవారం) %-% బుద్ధ పూర్ణిమ సందర్భంగా అరుణాచల్ ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, జార?ండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మణిపూర్, మిజోరం, ఒడిశా, సిక్కిం, తమిళనాడు, త్రిపుర, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్ ప్రాంతాల్లో సెలవు

16 మే (శుక్రవారం) - వార్షిక దినోత్సవం నేపథ్యంలో సిక్కింలో హాలిడే

18 మే (ఆదివారం)- ఆదివారం కారణంగా దేశవ్యాప్తంగా బ్యాంకులు బంద్

24 మే (శనివారం) %-% నెలలో నాల్గో శనివారం కారణంగా బ్యాంకులు మూసివేయబడతాయి

25 మే 2 (ఆదివారం) %-% వారాంతపు సెలవు

26 మే (సోమవారం)-కవి కాజీ నజ్రుల్ ఇస్లాం జన్మదినోత్సవం నేపథ్యంలో త్రిపురలో బ్యాంకులకు సెలవు

29 మే (గురువారం)- మహారాణా ప్రతాప్ జయంతి జన్మదినోత్సవం సందర్భంగా సిమ్లాలో బ్యాంకులకు హాలిడే

**ఆన్‌లైన్ సేవలు మాత్రం..**

అన్ని రాష్ట్రాల్లో బ్యాంకులకు సెలవులు ఒకేలా ఉండవు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) ప్రకారం పలు ప్రాంతాలకు స్థానిక పండగుల సెలవులు మారుతుంటాయి. బ్యాంకులు మూసివేయబడినప్పటికీ, కస్టమర్లకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. సెలవు రోజుల్లో కూడా, ప్రజలు ఆన్‌లైన్ బ్యాంకింగ్ సహా తమ పనులన్నింటినీ ఈజీగా పూర్తి చేసుకోవచ్చు. బ్యాంకు సేవలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయి. అందువల్ల, సెలవు రోజుల్లో కూడా మీరు ఇంట్లో కూర్చొని అనేక బ్యాంకింగ్ పనులను పూర్తి చేసుకోవచ్చు.

# అబ్బీపురంలో అంగరంగ వైభవంగా పెద్దమ్మ జాతర

### - పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు
### - మహానంది ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు







**మహానంది, ఏప్రిల్ 30,(రిపబ్లిక్ న్యూస్):**
అబ్బీపురం గ్రామంలో పెద్దమ్మ జాతర సందర్భంగా సందడి నెలకొంది. బుధవారం పెద్దమ్మ తల్లి దేవర పురస్కరించుకుని గ్రామస్తులు వారి బంధుమిత్రులతో పాటు కుటుంబ సభ్యులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లికి గ్రామస్తులు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఉదయం నుంచి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రతి ఇంటి నుంచి కుటుంబ సభ్యులు బోనాలు తీసుకెళ్లి పెద్దమ్మ తల్లిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేపట్టారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. జిల్లా పరిషత్ పాఠశాల వద్ద నెల్లూరు కళాకారులు నిర్వహించిన కోలాటం ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పదేళ్ల తర్వాత గ్రామంలో పెద్దమ్మ జాతర జరగడంతో వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఒక దశలో మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ట్రాఫిక్ జామ్ నెలకొనడంతో పోలీసులు స్పందించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.

# ఆధార్ కార్డు పౌరసత్వ ధ్రువీకరణ పత్రం కాదు!

### వ్యక్తిగత గుర్తింపు, చిరునామాకు మాత్రమేనని కేంద్రం వివరణ

**, ఏప్రిల్ 30 ( రిపబ్లిక్ న్యూస్):**
ఆధార్ కార్డు, పాన్ కార్డు లేదా రేషన్ కార్డులు భారత పౌరసత్వానికి ధ్రువీకరణ కావని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇవి కేవలం గుర్తింపు, చిరునామా నిర్ధారణ, పన్ను చెల్లింపులు లేదా సంక్షేమ పథకాల లబ్ధి వంటి పరిపాలనాపరమైన అవసరాలకు మాత్రమే ఉపయోగపడతాయని తెలిపింది. భారత పౌరసత్వాన్ని కచ్చితంగా నిరూపించేందుకు 'జనన ధృవీకరణ పత్రం', 'నివాస ధృవీకరణ పత్రం' మాత్రమే చెల్లుబాటు అవుతాయని ప్రభుత్వం పేర్కొంది.భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ కూడా ఆధార్ కార్డు కేవలం గుర్తింపు, నివాస రుజువు మాత్రమేనని, పౌరసత్వానికి కాదని గతంలోనే స్పష్టం చేసింది. అదేవిధంగా, పాన్ కార్డు పన్ను సంబంధిత



అవసరాలకు, రేషన్ కార్డు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఆహార వస్తువుల పంపిణీకి మాత్రమే ఉపయోగపడతాయి. ఇవి ఏవీ పౌరసత్వాన్ని ధ్రువీకరించవు.రిజిస్ట్రేషన్ ఆఫ్ బర్త్ అండ్ డెత్స్ యాక్ట్ 1969 ప్రకారం.. సంబంధిత అధికార యంత్రాంగం జారీ చేసే జనన ధృవీకరణ పత్రం, భారతదేశంలో జన్మించినట్లుగా పేర్కొనే హక్కు ఆధారంగా పౌరసత్వాన్ని ధ్రువీకరిస్తుంది. అలాగే, ఒక వ్యక్తి నిర్దిష్ట రాష్ట్రం లేదా కేంద్ర పాలిత ప్రాంతంలో నివసిస్తున్నట్లు ధృవీకరించే నివాస పత్రం కూడా పౌరసత్వ నిర్ధారణకు కీలకమైన ఆధారంగా ప్రభుత్వం పరిగణిస్తుంది.ప్రభుత్వ ఉద్యోగాలు, పాస్‌పోర్ట్ జారీ లేదా ఇతర చట్టపరమైన అవసరాల సమయంలో పౌరసత్వాన్ని నిరూపించుకోవాల్సిన సందర్భాల్లో జనన లేదా నివాస ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉండటం అత్యవసరం. ఈ పత్రాలు లేని వారు, భవిష్యత్తులో ఎదురయ్యే న్యాయపరమైన చిక్కులను నివారించడానికి, తమ పౌరసత్వాన్ని నిస్సందేహంగా ధ్రువీకరించుకోవడానికి సంబంధిత మునిసిపల్ లేదా రాష్ట్ర అధికారుల ద్వారా వీటిని పొందడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

ప్రజా దిన పత్రిక రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన
సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న
ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో
స్టాఫ్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను.
ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం
చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు
కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల
నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com